
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY
పల్నాడు
జిల్లా వార్తలు
5
సోమవారం 7 ఏప్రిల్ 2025



కృష్ణానదిలో ఇసుక లోడింగ్



ఇసుక టన్ను రూ.500

- రూ.1800 నుంచి భారీగా తగ్గిన ధర
- తీరిన కష్టాలు.. ఊపందుకుంటున్న నిర్మాణాలు
- ప్రభుత్వ సరఫరాపై ఆధారపడకుండానే అందుబాటులో

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

అందుబాటు ధరలోనే.. ఎంత కావాలంటే అంత.. ఎప్పుడు కావాలంటే అప్పుడు.. ఒక్క ఫోన్‌కాల్‌తో నాణ్యమైనది.. ఎక్కడికి కావాలంటే అక్కడకు.. ఇసుక అందుబాట్లోకి వచ్చేసింది. గత కొద్ది రోజులుగా జిల్లా లో ఇసుక కొరత లేకుండా సరఫరా అవు తోంది. ప్రభుత్వ సరఫరాపై ఆధారపడా ల్సిన అవసరం లేకుండానే నిర్మాణదారుల కు ఇసుక అందుతోంది. దీంతో జిల్లాలో ఇంత కాలం నెలకొన్న ఇసుక కష్టాలు తీరాయి. సెప్టెంబరులో టన్ను ఇసుక రూ.1,800కు విక్ర యించారు. ప్రస్తుతం అమాంతం తగ్గిన ఇసుక నరసరావుపేటకు టన్ను రూ.500 ప్రైవేట్ వ్యక్తు లు సరఫరా చేస్తున్నారు. పుష్కలంగా ఇసుక సరఫరా అవు తుండటంతో గత కొద్ది రోజులుగా నిర్మాణాలు ఊపందుకున్నాయి. 20 టన్నులు ఇసుక రూ.36,000 నుంచి 10,000కు తగ్గడంతో నిర్మాణదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇసుక సరఫరాలో ప్రైవేట్ వ్యక్తుల మధ్య ఇదే తరహా పోటీ ఉంటే టన్నుకు మరో రూ.50 నుంచి రూ.100 వరకు తగ్గే అవకాశం ఉందంటున్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో లారీ ఇసుక రూ.8,000 నుంచి రూ.9,000 సరఫరా చేసేవారు. అప్పటికి ఇప్పటికి రవాణా.. కూలి ఖర్చు పెరిగింది. అయినా అప్పటి ధరకే ఇప్పుడు కూడా ఇసుక లభిస్తోందని నిర్మాణదారులు చెబుతున్నారు.

రీచ్‌లు మూసేసినా..

జిల్లాలో అధికారికంగా రీచ్‌లు నిర్వహించేం దుకు అనుమతులు లేవు. దీంతో మై నింగ్ శాఖ తవ్వకాలను నిలిపి వేసింది. జిల్లాలోని అన్ని రీచ్‌లను మూసివేశారు. అయితే అధికార పార్టీ అండతో కృష్ణా నదిలో అక్రమ మైనింగ్ జరుగుతోంది. ఈ పరిస్థితుల్లో నరసరావుపేటకు రోజు 50 నుంచి 60 లారీలు వరకు ఇసుక వస్తోంది. ప్రైవేట్ వ్యక్తులు అమరావతి ప్రాంతం నుంచి ఇసుకను అక్రమ మార్గంలో సరఫరా చేస్తున్నారు. కృష్ణాజిల్లా నుంచి కూడా సరఫరా అవుతోంది. అయితే ప్రైవేట్ వ్యక్తులు సరఫరా చేస్తుండటం వల్లే ఇసుక ధర తగ్గిందని నిర్మాణదారులు చెబుతున్నారు. లారీకి 20 టన్నుల నిబంధనను సడలించడంతో 35 టన్నుల వరకు ఇసుకను రవాణా చేస్తున్నారు. 20 టన్నులకైనా 35 టన్నులకైనా రవాణా ఖర్చు ఒక్కటే. దీంతో అధికంగా ఇసుక లోడ్ చేసి సరఫరా చేస్తుండటంతో ధర త గ్గిందంటున్నారు. ఇసుక సరఫరా ఏ మార్గంలో జరుగుతున్నా అంతి మంగా ధర తగ్గి నిర్మాణదారులపై ఆర్థికభారం తగ్గుతోందని చెప్పవచ్చు.



పిడుగురాళ్లలో శ్రీరామనవమి శోభాయాత్ర



నరసరావుపేటలోని పట్టాభిరామ స్వామి దేవాలయంలో ప్రత్యేక అలంకరణలో శ్రీ సీతారాములు

జయజయరామ.. జగదభిరామ

- వాడవాడలా నవమి వేడుకలు
- నేత్ర పర్వంగా సీతారాముల కల్యాణోత్సవాలు
- భక్తులతో కిక్కిరిసిన రామ, ఆంజనేయుని ఆలయాలు

నరసరావుపేట, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): జై శ్రీరాం.. జయజయ రామ శ్రీరామ.. జగదభిరామ.. నామస్మరణలతో పల్లెలు, పట్టణాలు మారుమోగగా.. సీతారామ కల్యాణ వైభోగమే వైభోగం.. అంటూ సీతారామ కల్యాణోత్సవాలను తిలకించిన భక్తులు తరించిపోయారు. చూసిన కనులదే భాగ్యం అన్నట్లుగా రాములోరి కల్యాణోత్సవాలు నేత్రపర్వంగా జరిగాయి. శ్రీరామవనవమి సందర్భంగా ఆదివారం వాడవాడలా నవమి వేడుకలు అత్యంత వైభవోపేతంగా జరిగాయి. సీతారాముల కల్యాణోత్సవాలతో ఊరూవాడ ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. చిన్నాపెద్ద తారతమ్యం లేకుండా శ్రీరామ నామస్మరణలతో తరించారు. వాడవాడలా నవమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. రామాలయాలు, శ్రీఆంజనేయస్వామి ఆలయాలతో పాటు కూడళ్లలో ఏర్పాటు చేసిన చలువ పందిళ్లలో సీతారాముల కల్యాణోత్సవాలు నేత్ర పర్వంగా జరిగాయి. ఆలయాల్లో వేకువజాము నుంచే స్వామి మూల విరాట్‌కు అర్చకులు పంచామృతాలతో అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేకంగా కొబ్బరి మట్టలు, అరటి బోదెలు, మామిడి తోరణాలు అలంకరించిన వేదికపై వేద పండితుల ఆధ్వర్యంలో దంపతులచే సీతారాముల కల్యాణోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై సీతారాముల కల్యాణాల్ని కనులారా తిలకించి పులకించిపోయారు. పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు కల్యాణోత్సవాలకు హాజరై స్వామి ఆశీస్సులు పొందారు. పానకం, వడపప్పు ప్రసాదాలతో పాటు అన్న ప్రసాదాల వితరణలు పెద్దఎత్తున జరిగాయి. నరసరావుపేటలోని పట్టాభిరామస్వామి దేవాలయంలో సీతారాముల కల్యాణోత్సవం ఘనంగా జరిగింది. ఆలయ ట్రస్టీ, మున్సిపల్ మాజీ చైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్తా దంపతులు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు వేడుకల్లో పాల్గొన్నారు. అరండల్‌పేటలోని ఆంజనేయస్వామి, నవోదయనగర్, సత్తెనపల్లిరోడ్డు, అరండల్‌పేటలోని రామాలయాలు, ఆంజనేయస్వామి ఆలయాల్లో, రామిరెడ్డిపేట, ప్రధాన రహదారిపై ప్రత్యేకంగా పందిళ్లు ఏర్పాటు చేసి రాములోరి కల్యాణోత్సవాలను నిర్వహించారు.



నరసరావుపేటలోని పట్టాభిరామ స్వామి కల్యాణ వేడుకల్లో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఆలయ ట్రస్టీ నాగసరపు సుబ్బరాయ గుప్తా దంపతులు



మాచర్ల పట్టణంలో నిర్వహిస్తున్న శ్రీరామనవమి శోభాయాత్ర

అట్టహాసంగా శోభాయాత్రలు

నవమి వేడుకల్లో భాగంగా జిల్లాలోని పలు ప్రాంతాల్లో శోభాయాత్రలు అట్టహాసంగా జరిగాయి. భక్తులు కోలాహలంగా సీతారామ, ఆంజనేయస్వామి విగ్రహాలను ఊరేగిస్తూ జై శ్రీరామ్.. జై శ్రీరామ్ అంటూ కాషాయ జెండాలు చేతబూని తలకు రిబ్బన్లతో ద్విచక్ర వాహనాలతో శోభాయాత్రలో పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. మహిళలు, చిన్నారులు కూడా శోభాయాత్రలో పాల్గొన్నారు. భక్తులు రామనామాన్ని జపిస్తుండగా, డీజే పాటలతో శోభాయాత్ర మార్గాలు సందడి నెలకొంది. పిడుగురాళ్లలో వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవాలయం నుంచి శోభాయాత్ర అట్టహాసంగా జరిగింది. మున్సిపల్ చైర్‌పర్సన్ సుబ్బారావు తదితర ప్రముఖులు, పాల్గొన్నారు. కారంపూడిలో శోభాయాత్ర గాంధీ బొమ్మ సెంటర్ నుంచి అంకాళమ్మ దేవాలయం వరకు సాగింది. రెంటచింతల శివాలయం నుంచి శోభాయాత్ర నిర్వహించగా భక్తులు గులాలు చల్లుకుంటూ కేరింతలు కొడుతూ సందడి చేశారు. మాచర్లలో విశ్వహిందూ పరిషత్, ఆర్ఎస్ఎస్, భజరంగదళ్, శివశక్తి, హైందవశక్తి ఆధ్వర్యాన శోభాయాత్ర జరిగింది. స్థానిక కోదండ రామాలయం నుంచి జరిగిన యాత్రలో మున్సిపల్ చైర్మన్ నరసింహారావు పాల్గొన్నారు.



చెట్టినాడ్ సిమెంట్ ఫ్యాక్టరీ

సిమంట

- సిమెంట్ రవాణాలో వివాదం
- వాహనదారులు వర్సెస్ యాజమాన్యం
- ట్రాన్స్‌పోర్టర్లను శాసిస్తున్న అధికార పార్టీ?
- పన్నెండు రోజులుగా ఫ్యాక్టరీల్లో నిలిచిన ఉత్పత్తి
- చెట్టినాడ్, భవ్య పరిశ్రమల్లో ఉపాధి కోల్పోయిన కార్మికులు

నరసరావుపేట, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): దాచేపల్లి మండలం పెదగార్లపాడు ప్రాంతంలో చెట్టినాడ్ మాదినపాడు వద్ద భవ్య సిమెంట్ ఫ్యాక్టరీల్లో గత పన్నెండు రోజులుగా ఉత్పత్తి నిలిచిపోయింది. ఆయా ఫ్యాక్టరీల యాజమాన్యానికి, సిమెంటు రవాణా చేసే వాహనదారులకు మధ్య వివాదం నెలకొంది. చెట్టినాడ్ గ్రూపునకు చెందినదే భవ్య ఫ్యాక్టరీ కూడా. ఈ ఫ్యాక్టరీల నుంచి సిమెంట్ రవాణా చేసే లారీల నిర్వాహకులకు, యాజమాన్యం మధ్య వివాదం నెలకొంది. ఇది ప్రస్తుతం రాజకీయ రంగు పులుముకుంది. అధికార పార్టీకి చెందిన వ్యక్తులు ట్రాన్స్‌పోర్టర్లను శాసిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. రవాణా నిలిచిపోవడంతో సిమెంట్ ఉత్పత్తిని యాజమాన్యం నిలిపివేసింది. దీంతో కార్మికులు ఉపాధిని కోల్పోతున్నారు. కొంత కాలంగా యాజమాన్యం.. భూములు ఇచ్చిన రైతుల మధ్య కూడా వివాదం కొనసా గుతోంది. ఇదే సమయంలో వాహనదారులకు యాజమాన్యానికి మధ్య వివాదం నెలకొనడంతో సమస్య రోజురోజుకు జఠిలమవుతోంది. సిమెంట్ రవాణాలో టన్నుకు రూ.100 చెల్లిస్తేనే లారీలు కదులుతాయని అధికార పార్టీ నేతల అండదండలతో ఓ వ్యక్తి హెచ్చరిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అటు ఇటు చేరి కార్మికుల ఉపాధికి గండిపడింది. సిమెంట్ ఉత్పత్తి నిలిచిపోయి అనేక మంది కార్మికులు ఆర్థికంగా నష్టపోతున్నారు. ఫ్యాక్టరీల్లో సిమెంట్ ఉత్పత్తి నిలిచిపోవడంపై ఫిర్యా దులు అందినా అధికారులు చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలున్నాయి. యాజమాన్యం.. ట్రాన్స్‌పోర్టర్ల మధ్య నెలకొన్న వివాదాన్ని పరిష్కరించే దిశగా కూడా జిల్లా ఉన్న తాధికారులు చర్యలు తీసుకుంటున్న దాఖలాలు లేవు.

పాఠశాల కూడా మూత..

భవ్య సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం నిర్వహణలో నడిచే డీఏవీ ఇంగ్లీష్ మీడియం పాఠశాల కూడా మూతపడింది. పాఠశాలను మూసివేయాలని ప్రిన్సిపాల్‌కు నోటీసులు కూడా జారీ చేసింది. బస్సులను కూడా నిలిపివేసింది. దీంతో విద్యార్థులు పాఠశాలకు రాలేకపోతున్నారు. ఇటీవల పదో తరగతి పరీక్షలు పూర్తికాగా ఎల్‌కేజీ నుంచి 9వ తరగతి వరకు సుమారు 830 మంది విద్యా ర్థులు ఉన్నారు. యాజమాన్యం చర్యలతో వీరంతా విద్యను కోల్పోతున్నారు. ఈ సమస్యపై విద్యాశాఖ స్పందిస్తున్న పరిస్థితి లేదు. పిల్లలు చదువు కోల్పోతున్నారని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

వివాదాస్పదంగా నిర్వహణ

రెండు ఫ్యాక్టరీల నిర్వహణ వివాదాస్పదంగా మారింది. పెదగార్లపాడు ప్రాంత రైతులు భూములు ఇవ్వగా వారి కుటుంబసభ్యులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెట్టినాడ్ సంస్థ గతంలో హామీ ఇచ్చింది. అయితే ఫ్యాక్టరీ ప్రారంభమై నాలుగేళ్లు గడిచానా రైతు కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పించలేదు. దీనిపై బాధిత రైతులు ఫ్యాక్టరీ వద్ద వివిధ రూపాల్లో ఆందోళనలు నిర్వహించినా యాజమాన్యం పట్టించుకోలేదు. భూములు ఇచ్చే సమయంలో జరిగిన ఒప్పందాలను అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరినా అధికారులు చొరవ చూపలేదు. ఫ్యాక్టరీల నుంచి వెలువడుతున్న దుమ్ముతో పంటలు దెబ్బతింటున్నా యన్న రైతుల మొరను ఆలకించేవారే లేరు. బ్లాస్టింగ్‌తో ఫ్యాక్టరీ సమీపంలోని ఇళ్ల గోడలకు పగుళ్లు వస్తున్నాయని ఇటీవల అధికారులు కూడా స్వయంగా నిర్ధారించారు. ఫ్యాక్టరీల నుంచి వెలువడే కాలుష్యం నివారణపై కూడా చర్యలు లేవు. సాగు నీటి కాల్వలను పూడ్చివేసినట్లు చెట్టినాడ్, భవ్య ఫ్యాక్టరీలను ఇటీవల 11 శాఖల అధికారులు పరిశీలించిన సమయంలో రైతులు ఫిర్యాదు చేశారు.



డీఆర్ఎంగా.. సుధేష్ణసేన్

- నేడు బాధ్యతల స్వీకారం
- డివిజన్ చరిత్రలో రెండో మహిళా ఉన్నతాధికారి

గుంటూరు, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): గుంటూరు రైల్వే డివిజన్ నూతన మేనేజర్‌గా సుధేష్ణసేన్ సోమవారం బాధ్యతలు స్వీకరించనున్నారు. న్యూఢిల్లీలో రిలీవింగ్ అయిన ఆమె ఇప్పటికే విజయవాడ చేరుకున్నారు. పట్టాభిపురంలోని రైల్‌వికాస్ భవన్‌కు వచ్చి సోమవారం చార్జి తీసుకుంటానని ఆదివారం డివిజనల్ అధికారులకు ఆమె సమాచారం ఇచ్చారు. దాంతో బదిలీ అయిన డీఆర్ఎం రామకృష్ణ రిలీవింగ్, ఆ స్థానంలో సుధేష్ణసేన్ బాధ్యతల స్వీకారం సోమవారం వరసగా జరగనున్నాయి. ఇందుకోసం డివిజనల్ అధికారులు ఏర్పాట్లు చేశాయి. మధ్యాహ్నం జరగనున్న రైల్వే జీఎం వీడియో కాన్ఫరెన్స్‌కి డీఆర్ఎంగా సుధేష్ణసేన్ హాజరౌతారని సమాచారం. గుంటూరు రైల్వే డివిజన్ ఏర్పడిన తర్వాత డీఆర్ఎంగా సుధేష్ణ సేన్ బాధ్యతలు చేపట్టిన రెండో మహిళ అవుతారు. ఇంతకుముందు వీజీ భూమ తొలి మహిళ డీఆర్ఎంగా ఇక్కడ విధులు నిర్వహించారు.

The Cadence Scholarship

The Cadence Scholarship Program 2025-26 provides financial assistance to Indian nationals pursuing undergraduate and professional courses in select regions (Delhi NCR, Bangalore, Pune, Ahmedabad, or Hyderabad).

Eligibility: Must be an Indian national residing and studying in one of the eligible regions. For undergraduate courses, applicants should have passed Class 12 with a minimum



overall score of 60% (current Class 12 students may apply based on previous records). Must come from a lower-income group. Preference will be given to STEM students, female students, and eligible specially-abled or transgender candidates.

Prizes & Rewards: Financial support for covering key educational expenses. ***Last Date to Apply :*** 30-04-2025

Application mode: Online applications only

Short Url: www.b4s.in/aj/TCSP5

The Doon School

The Doon School Scholarship Examination (DSSE) is an annual entrance exam conducted by the Doon School, Dehradun, Uttara khand. The scholarship exam is open to male students entering Class 7 or 8, whose families may find it difficult to pay the school fees.

Eligibility: This is open to Indian male students. Applicants must be between 11 to 13 years old as of 30th September 2025. Students must be promoted to Class 7 or 8 in the upcoming academic year.

Prizes & Rewards: An opportunity to pursue studies at the Doon School with financial assistance in the form of scholarship.

Last Date to Apply: 15-04-2025

Application mode: Online and offline via email at admissions@doonschool.com

Short Url : www.b4s.in/aj/DSSE2

buddy4study.com

ఇంటర్మీడియెట్ తరవాత
ఇంజనీరింగ్ ఎంట్రెన్స్‌లు

ఇంటర్మీడియెట్ పరీక్షలు పూర్తయ్యాయి. విద్యార్థులు ఇక పూర్తిస్థాయిలో ఇంజనీరింగ్ ఎంట్రెన్స్‌లపై దృష్టిపెట్టి ఉంటారు. ఇప్పటికే జేఈఈ మెయిన్ రెండో సెషన్ కూడా దాదాపుగా పూర్తి కావచ్చింది. దీనితోపాటు తెలుగు రాష్ట్రాల విద్యార్థులు రాసే ఇతర ఇంజనీరింగ్ ఎంట్రెన్స్‌లు ఇవి.

జేఈఈ మెయిన్ పేపర్-1

ఎన్ఐటీ, ఐఐఐటీ, సీఎఫ్‌టీఐ, ఇతర పేరున్న ఇంజనీరింగ్ కాలేజీల్లో బీఈ/బీటెక్ కోర్సుల్లో అడ్మిషన్లకు ఈ ఎంట్రెన్స్ రాయాలి.

వెబ్‌సైట్: jeemain.nta.nic.in

జేఈఈ అడ్వాన్స్‌డ్:

ఐఐటీల్లోని ఇంజనీరింగ్‌లో బ్యాచిలర్, ఇంటిగ్రేటెడ్ మాస్టర్స్ డ్యూయల్ డిగ్రీ ప్రోగ్రామ్‌లో చేరడానికి దీనికి రాయాలి. అయితే జేఈఈ మెయిన్‌లో అర్హత సాధించిన వారు మాత్రమే ఈ ఎంట్రెన్స్ రాయగలరు.

వెబ్‌సైట్: jeeadv.ac.in

బిట్స్ ఆప్టిట్యూడ్ టెస్ట్

పిలానీ, గోవా, హైదరాబాద్, దుబాయ్‌ల్లో ఉన్న బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(బిట్స్) క్యాంపస్‌ల్లో ఇంజనీరింగ్ చేయడానికి ఈ సంస్థ నిర్వహించే ఎంట్రెన్స్ రాయాలి.

వెబ్‌సైట్: bitsadmission.com

చివరి తేదీ: 2025 ఏప్రిల్ 18

టీజీ ఎప్‌సెట్

తెలంగాణలోని ఇంజనీరింగ్ కాలేజీల్లో అడ్మిషన్ల కోసం టీఎస్ 'ఇంజనీరింగ్ అగ్రికలర్ అండ్ ఫార్మసీ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్' రాయాల్సి ఉంటుంది.

వెబ్‌సైట్: https://eapcet.tgche.ac.in/

చివరి తేదీ: 2025 ఏప్రిల్ 9(రూ.250/- ఆలస్య రుసుముతో) (ఐదువేల రూపాయల ఆలస్య రుసుముతో 2025 ఏప్రిల్ 24 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు.)

ఏపీ ఎప్‌సెట్

ఆంధ్రప్రదేశ్‌లోని ఇంజనీరింగ్ కాలేజీల్లో అడ్మిషన్ల కోసం 'ఇంజనీరింగ్, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్' రాయాల్సి ఉంటుంది.

వెబ్‌సైట్: https://cets.apsche.ap.gov.in



చివరి తేదీ: 2025 ఏప్రిల్ 24

విట్రీ

వెల్లూరు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ ప్రోగ్రామ్‌ల అడ్మిషన్స్ కోసం 'విట్రీ' ఎంట్రెన్స్ (వెల్లూరు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ 'ఇంజనీరింగ్ ఎంట్రెన్స్ ఎగ్జామ్) రాయాల్సి ఉంటుంది. ఈ విట్‌కు పలు రాష్ట్రాల్లో క్యాంపస్‌లు ఉన్నాయి.

వెబ్‌సైట్: viteee.vit.ac.in

చివరి తేదీ: 2025 ఏప్రిల్ 7

ఎస్ఆర్ఎమ్ జేఈఈఈ

తమ సంస్థలో అడ్మిషన్ల కోసం ఎస్ఆర్ఎమ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ జాతీయ స్థాయిలో ఎంట్రెన్స్ నిర్వహిస్తుంది. ఎస్ఆర్ఎంకు కూడా పలు రాష్ట్రాల్లో క్యాంపస్‌లు ఉన్నాయి.

వెబ్‌సైట్: srmist.edu.in

చివరి తేదీ: 2025 ఏప్రిల్ 16

సెట్టీ

వివిధ రాష్ట్రాల్లో 'సింబయాసిస్' సంస్థకు ఉన్న ఇంజనీరింగ్ కాలేజీల్లో అడ్మిషన్ల కోసం ఈ ఎంట్రెన్స్ పరీక్ష రాయాలి.

వెబ్‌సైట్ : www.settest.org/register.html

చివరి తేదీ : 2025 ఏప్రిల్ 12

టెన్త్ తరవాత డిప్లొమా
లెదర్ టెక్నాలజీతో కెరీర్

- డిప్లొమా ఇన్ లెదర్ అండ్ ఫ్యాషన్ టెక్నాలజీ
- డిప్లొమా ఇన్ లెదర్ గూడ్స్ అండ్ ఫుట్‌వేర్ టెక్నాలజీ

టెన్త్ తరవాత పాలిటెక్నిక్ డిప్లొమా చేయవచ్చని అందరికీ తెలిసిందే. అయితే మెకానికల్, సివిల్ వంటి రెగ్యులర్ కోర్సులతోపాటు పాలిటెక్నిక్‌లో ప్రత్యేకమైన కోర్సులు ఉన్నాయి. కొన్ని డిప్లొమాలు చేస్తే కాలేజీ పట్టాతోపాటే ఉద్యోగం వస్తుంది. అందులో లెదర్ టెక్నాలజీ ఒకటి. హైదరాబాద్‌లోని 'గవర్నమెంట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లెదర్ టెక్నాలజీ'లో మాత్రమే సంబంధిత డిప్లొమా కోర్సులు ఉన్నాయి. దీన్ని 1980లో ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఈ కాలేజీ రెండు డిప్లొమాలను ఆఫర్ చేస్తోంది.

సీట్లు : ఒక్కో కోర్సులో 60 సీట్లు ఉన్నాయి. పదో తరగతి పాసైనవారు ఇందులో చేరేందుకు అర్హులు. గరిష్ఠ వయోపరిమితి లేదు. 'టీఎస్ పాలిసెట్'లో సాధించిన ర్యాంక్ ఆధారంగా సీటు లభిస్తుంది.

కోర్సు కాలవ్యవధి: ఆరు సెమిస్టర్లు/మూడేళ్ళు. మొదటి అయిదు సెమిస్టర్లూ కాలేజీలోనే థియరీ, ప్రాక్టికల్స్ ఉంటాయి. ఆరో సెమిస్టర్ అంటే చివరి ఆరునెలలూ ఇంటర్న్‌షిప్ ఉంటుంది. పూర్తిగా ఇండస్ట్రియల్ ట్రైనింగ్ కోసం ఈ ఆరు నెలలు కేటాయించారు. ఈ సమయంలో విద్యార్థులు ఇండస్ట్రీ రెడీ విద్యార్థుల తయారవుతారు. ఇంటర్న్‌షిప్ సమయంలో ఉచిత వసతికి తోడు విద్యార్థులకు ఉన్న నైపుణ్యాలనుబట్టి నెలకు రూ.7,000 స్టయిపెండ్‌గా లభిస్తుంది.

ఉద్యోగ అవకాశాలు: దేశీయంగా బాటా వంటి కంపెనీలకు తోడు టాటా ఇంటర్నేషనల్ ఎక్స్‌పోర్ట్ డివిజన్, ఆడిడాస్, రీబాక్, నైక్, హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్(ఎక్స్‌పోర్ట్ డివిజన్), ఫరీదా ఎక్స్‌పోర్ట్స్, ఫ్లోరెన్స్ ఎక్స్‌పోర్ట్స్‌లో ఈ డిప్లొమా హోల్డర్లకు జాబ్స్ లభిస్తున్నాయి.



ఉన్నత చదువులు

లెదర్ టెక్నాలజీలో డిప్లొమా తరువాత ఈసెట్ రాసి లేటరల్ ఎంట్రీ కింద బీఈ/ బీటెక్ రెండో ఏడాది కోర్సులో చేరవచ్చు. లెదర్ టెక్నాలజీ, మెకానికల్ ఇంజనీరింగ్, కెమికల్ ఇంజనీరింగ్, ఐటీ, సీఎస్ఈ చేయవచ్చు.

బీటెక్ అందించే కాలేజీలు

- హర్‌కోర్ట్ బట్లర్ టెక్నలాజికల్ యూనివర్సిటీ, కాన్పూర్
- దయాల్‌బాగ్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్, ఆగ్రా
- అలీగఢ్ ముస్లిం యూనివర్సిటీ, అలీగఢ్
- ముజఫర్‌పూర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ముజఫర్‌పూర్
- అలగప్పా కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ, చెన్నై
- సీఎస్ఆర్ సెంట్రల్ లెదర్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, చెన్నై
- గవర్నమెంట్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ లెదర్ టెక్నాలజీ, కోల్‌కతా

ఏపీ పీజీసెట్ 2025



ఆంధ్రప్రదేశ్‌లోని విశ్వవిద్యాలయాలు, వాటి అనుబంధ కళాశాలల్లో పోస్ట్‌గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే 'పోస్ట్ గ్రాడ్యుయేట్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ 2025'(ఏపీ పీజీసెట్ 2025)నోటిఫికేషన్ వెలువడింది. ఈ ఎంట్రెన్స్‌ను తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం నిర్వహిస్తుంది.

ఈ నోటిఫికేషన్ ద్వారా రాష్ట్రంలోని 17 విశ్వవిద్యాలయాలు, వాటి అనుబంధ పీజీ కాలేజీల్లో 150కి పైగా పీజీ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు. ఎంట్రెన్స్ కంప్యూటర్ ఆధారిత విధానంలో ఉంటుంది. యూనివర్సిటీలోని 85 శాతం సీట్లు స్థానికులకు కేటాయించారు.

ఈ ఎంట్రెన్స్ మూడు కేటగిరీలుగా ఉంటుంది.

కేటగిరీ-1: ఆర్ట్స్, హ్యూమానిటీస్, సోషల్ సైన్సెస్

కేటగిరీ-2: కామర్స్ అండ్ ఎడ్యుకేషన్

కేటగిరీ-3: సైన్స్ సబ్జెక్టులు

కోర్సులు: ఎంఏ, ఎంకాం, ఎంఎస్సీ, ఎంసీజే, ఎంఎల్ఐఎస్సీ, ఎంఈడీ, ఎంపీఈడీ, ఎంఎస్సీటెక్ తదితరాలు ఉన్నాయి.

అర్హత: సంబంధిత సబ్జెక్టుల్లో బ్యాచిలర్ డిగ్రీ పూర్తి చేసి ఉండాలి. చివరి సంవత్సరం పరీక్షలు రాస్తున్న విద్యార్థులు కూడా ఎంట్రెన్స్‌కు హాజరు కావచ్చు.

పరీక్ష విధానం: లాంగ్వేజ్ స్పెషలైజేషన్ తప్ప మిగతా ప్రశ్నపత్రం ఇంగ్లీష్‌లో ఉంటుంది. కంప్యూటర్ ఆధారంగా పరీక్ష ఆబ్జెక్టివ్ పద్ధతిలో, ఆన్‌లైన్‌లో నిర్వహిస్తారు. 90 నిమిషాల వ్యవధిలో 100 మార్కులకు జరుగుతుంది. నెగెటివ్ మార్కులు లేవు.

యూనివర్సిటీలు: ఆంధ్ర యూనివర్సిటీ (విశాఖపట్నం), డా.బీఆర్.అంబేడ్కర్ యూనివర్సిటీ(శ్రీకాకుళం), శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ(తిరుపతి), డా.అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీ(కర్నూలు), శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ(అనంతపురం), ద్రవిడియన్ యూనివర్సిటీ(కుప్పం), ఆచార్య నాగార్జున యూనివర్సిటీ (గుంటూరు), కృష్ణా యూనివర్సిటీ(మచిలీపట్నం), శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం(తిరుపతి), ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ(రాజమహేంద్రవరం), యోగి వేమన యూనివర్సిటీ(కడప), క్లస్టర్ యూనివర్సిటీ(కర్నూలు), రాయలసీమ యూనివర్సిటీ(కర్నూలు), ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం యూనివర్సిటీ(ఒంగోలు), విక్రమ సింహపురి యూనివర్సిటీ(నెల్లూరు), జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ(అనంతపురం), ఆయిల్ టెక్నలాజికల్ అండ్ ఫార్మాస్యూటికల్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, శ్రీ వెంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(తిరుపతి)

చివరి తేదీ: 2025 మే 5 (ఆలస్య రుసుముతో 2025 మే 25 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు.)

ప్రవేశ పరీక్షలు: 2025 జూన్ 6 నుంచి జూన్ 13 వరకు నిర్వహిస్తారు.

వెబ్‌సైట్: https://cets.apsche.ap.gov.in


చిత్రజ్యోతి
★ SINCE 1965 ★



నటనతో అదరగొట్టారు

ఎన్టీఆర్

"అంచనాలను మించి విజయం సాధించిన 'మ్యాడ్ స్క్వేర్' చిత్రబృందానికి నా అభినందనలు. ఈ విజయం వెనుక దర్శకుడు కల్యాణ్‌శంకర్ కష్టం చాలా ఉంది. ఈ సినిమాలో ప్రధాన పాత్రలు పోషించిన వారంతా తమదైన నటనతో అదరగొట్టారు. కామెడీని పలికించడం కష్టమైన పని. అందుకే నేను 'అదుర్స్ 2' చేయడం లేదు. అప్పట్లోలా ఇప్పుడు నవ్వించలేనేమో అనే భయం ఉంది. కానీ 'మ్యాడ్ స్క్వేర్'లో నార్నె నితిన్ కామెడీని బాగా పండించాడు" అని ఎన్టీఆర్ అన్నారు. ఇటీవలే విడుదలై ఘనవిజయం సాధించిన 'మ్యాడ్ స్క్వేర్' చిత్ర విజయోత్సవ వేడుకకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు త్రివిక్రమ్ మాట్లాడుతూ "ఈ సినిమా ఇంతటి విజయం సాధించినందుకు ఆనందంగా ఉంది. చిత్రబృందానికి ధన్యవాదాలు" అని చెప్పారు. దర్శకుడు కల్యాణ్ శంకర్ మాట్లాడుతూ "నాగవంశీ లేకుంటే నేను ఉండేవాడ్ని కాదు. నిర్మాత చినబాబు లేకుంటే 'మ్యాడ్' చిత్రం ఉండేది కాదు" అని తెలిపారు.



మోగ్లీ సాహసం

'బబుల్‌గమ్' ఫేమ్ రోషన్ కనకాల నటిస్తున్న చిత్రం 'మోగ్లీ 2025'. సందీప్ రాజ్ దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్నారు. సాక్షిసాగర్ మడోల్కర్ హీరోయిన్. శ్రీరామనవమి సందర్భంగా ఈ చిత్రం నుంచి కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు మేకర్స్. అడవిలో హీరో హీరోయిన్లు ఓ చెట్టుకొమ్మకు వేలాడుతూ ఉన్న ఈ పోస్టర్ ఆసక్తిని పెంచేలా ఉంది. ఈ చిత్రానికి ఎడిటర్: కోదాటి పవన్ కల్యాణ్, డీఓపీ: రామమారుతి ఎం, సంగీతం: కాలభైరవ.

ప్రేక్షకుల ముందుకు చంద్రేశ్వర




క్రైమ్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన చిత్రం 'చంద్రేశ్వర'. సురేశ్ రవి, ఆశా వెంకటేశ్ జంటగా నటించారు. జీవీ పెరుమాళ్ వర్ధన్ దర్శకత్వంలో డాక్టర్ రవీంద్రాచారి నిర్మించారు. దర్శకుడు మాట్లాడుతూ 'ఆధ్యాత్మిక అంశాలకు వినోదాన్ని జోడించి ఈ చిత్రాన్ని తెరకెక్కించాం. ప్రేక్షకులను ఆకట్టుకునే అన్ని అంశాలూ ఈ చిత్రంలో ఉన్నాయి' అని తెలిపారు. నిర్మాణానంతర కార్యక్రమాలు పూర్తయ్యాయి, ఈ నెల్లోనే ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నామని నిర్మాత చెప్పారు.

వైజయంతితో వారసుడు



నందమూరి కల్యాణ్‌రామ్ కథానాయకుడిగా దర్శకుడు ప్రదీప్ చిలుకూరి తెరకెక్కించిన చిత్రం 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి'. అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్లపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మించారు. విజయశాంతి శక్తిమంతమైన పోలీస్ పాత్రలో నటించారు. శ్రీకాంత్, సాయిమంజ్రేకర్, సోహైల్ ఖాన్ కీలక పాత్రలు పోషించారు. శ్రీరామనవమి సందర్భంగా ఈ చిత్రం నుంచి కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఇందులో విజయశాంతి ముందు కుర్చీలో కూర్చున్న కల్యాణ్‌రామ్.. విలన్ గ్యాంగ్ పనిపడుతూ కనిపించారు. ఈ చిత్రానికి ఎడిటర్: తమ్మిరాజు, డీఓపీ: రామ్‌ప్రసాద్, సంగీతం: అజనీష్ లోక్‌నాథ్.

'రామం'కు శ్రీకారం



శ్రీరామ నవమి సందర్భంగా చిత్రాలయం స్టూడియోస్ అధినేత వేణు దోనేపూడి 'రామం' అనే పాన్ ఇండియా సినిమాకు శ్రీకారం చుట్టారు. 'ది రైజ్ ఆఫ్ అకిరా' అనేది దీని ట్యాగ్‌లైన్. టాలీవుడ్ యంగ్ హీరో కథానాయకుడిగా నటిస్తున్నారు. పలువురు దర్శకుల దగ్గర పనిచేసిన లోకమాన్య ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం చేస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన టైటిల్, మోషన్ పోస్టర్‌ను మేకర్స్ ఆదివారం విడుదల చేశారు. చిత్ర నిర్మాత వేణు దోనేపూడి మాట్లాడుతూ 'ఇప్పటి వరకు రానటువంటి వైవిధ్యమైన కథతో 'రామం' సినిమాను ప్రేక్షకుల ముందుకు తెస్తున్నాం. చిత్రానికి సంబంధించిన పూర్తి వివరాలు త్వరలో తెలియజేస్తాం' అని చెప్పారు.


అనన్య హిందీ చిత్రం



సవాల్‌తో కూడిన పాత్రలను ఎంచుకుంటూ తనలోని నటిని కొత్తతరహాలో తెరపై ఆవిష్కరించే ప్రయత్నం చేస్తున్నారు టాలీవుడ్ కథానాయిక అనన్య నాగళ్ల. 'మల్లేశం, వకీల్‌సాబ్' తదితర చిత్రాల్లో పాత్రోచిత నటనతో ఆమె ప్రేక్షకులకు చేరువయ్యారు. ఇప్పుడు బాలీవుడ్ అరంగేట్రానికి సిద్ధమయ్యారు అనన్య. మహిళా ప్రాధాన్య కథతో రూపొందుతోన్న హిందీ చిత్రంలో నటిస్తున్నారు. ఏక్తా ఫిలిం ఎంటర్‌టైన్‌మెంట్ బేనర్‌లో రూపొందుతోన్న ఈ చిత్రానికి రాకేశ్ జగ్గి దర్శకత్వం వహిస్తున్నారు. హిమ్మత్ లడుమోర్ నిర్మిస్తున్నారు. 'ఇప్పటికే యాభై శాతం చిత్రీకరణ పూర్తయింది. వాణిజ్య అంశాలకి, సామాజిక అంశాలను కలిపి తెరకెక్కిస్తున్న చిత్రమిది. ఓ గిరిజన యువతి పాత్రలో అనన్య నాగళ్ల కనిపించనున్నారు. ఆమె అభినయం చిత్రానికి ప్రధానాకర్షణగా నిలుస్తుంది' అని మేకర్స్ తెలిపారు.

పుడ్తామా యేటి మళ్లీ

రామ్‌చరణ్ కథానాయకుడిగా బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'పెద్ది'. శ్రీరామనవమి సందర్భంగా ఈ సినిమా నుంచి గ్లింప్స్‌ను విడుదల చేశారు మేకర్స్ 'ఒకటే పని సేసేనాకి.. ఒకేనాగ బతికేనాకి.. ఇంత పెద్ద బతుకెందుకు.. ఏదైనా ఈ నేల మీద ఉన్నప్పుడే సేసేయాల.. పుడ్తామా యేటి మళ్లీ' అంటూ ఉత్తరాంధ్ర యాసలో రామ్‌చరణ్ పలికిన డైలాగులతో మొదలైన ఈ గ్లింప్స్ సినిమాపై అంచనాలను తారస్థాయికి తీసుకెళ్లింది. గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ సినిమాలో రామ్‌చరణ్ క్రికెటర్‌గా కనిపించనున్నారు. ఆయన మాస్ లుక్, ఏఆర్ రెహ్మాన్ సంగీతం, రత్నవేలు విజువల్స్ ప్రధానాకర్షణగా నిలిచాయి. సినిమాను వచ్చే ఏడాది శ్రీరామనవమి సందర్భంగా మార్చి 27న విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. అదే రోజు రామ్‌చరణ్ పుట్టినరోజు కూడా కావడం విశేషం. కాగా, ఈ సినిమాలో జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తున్నారు. జగపతిబాబు, కన్నడ నటుడు శివ రాజ్‌కుమార్, దివ్యేందు శర్మ కీలక పాత్రలు పోషిస్తున్నారు. నిర్మాణ సంస్థలు మైత్రీమూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్నారు.



చేయిపట్టి లాగారు



నటి శ్రీలీలకు చేదు అనుభవం ఎదురైంది. ముంబైలో షూటింగ్ పూర్తి చేసుకొని తిరిగి వస్తున్న సమయంలో కొందరు ఆకతాయిలు ఆమె చేయి పట్టుకొని బలం ఉపయోగించి తమ గుంపులోకి లాగారు. దీనికి సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. కార్తిక్ ఆర్యన్ హీరోగా అనురాగ్ బసు దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రంలో ఆమె నటిస్తున్నారు. షూటింగ్ నిమిత్తం చిత్రబృందం ఇటీవల డార్జిలింగ్ వెళ్లింది. చిత్రీకరణ అనంతరం కార్తిక్ ఆర్యన్‌తో కలసి శ్రీలీల తిరిగి వస్తుండగా వారిని చూసేందుకు స్థానికులు, అభిమానులు ఆసక్తి చూపించారు. ఈ క్రమంలో వారికి అభివాదం చేసుకుంటూ ఆమె ముందుకు నడిచారు. ఇంతలో బాడీగార్డులు, సెక్యూరిటీ సిబ్బంది ఉన్న గుంపులోంచి కొంత మంది ఆకతాయిలు ఆమె చేయి పట్టుకొని లాగారు. దీంతో శ్రీలీల షాక్‌కు గురయ్యారు. అప్రమత్తమైన సిబ్బంది ఆమెను అక్కడి నుంచి సురక్షితంగా తీసుకెళ్లారు.

సరికొత్త పాత్రలో విక్కీ కౌశల్




'ఛావా'లో శంభాజీ పాత్రలో నటించి మెప్పించిన విక్కీ కౌశల్ ఈసారి ఇంద్రజాలంతో ప్రేక్షకులను మైమరిపించేందుకు సిద్ధమవుతున్నారు. శూజిత్ సిర్కార్ దర్శకత్వంలో 'ఏక్ జాదూగర్' అనే హిందీ చిత్రంలో విక్కీ కౌశల్ మెజీషియన్‌గా నటిస్తున్నారు. రైజింగ్ సన్ ఫిల్మ్స్ సంస్థ నిర్మిస్తోంది. ఆదివారం ఈ సినిమా నుంచి చిత్రబృందం ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని విడుదల చేసింది. మెరుస్తున్న ఆకుపచ్చని దుస్తులతో ఇంద్రజాలికుని వేశంలో ఉన్న విక్కీ కౌశల్ లుక్ అదిరిపోయింది.

కదన రంగంలోకి



నటుడు అర్జున్ సర్జా కీలకపాత్ర పోషిస్తూ, స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిస్తున్న చిత్రం 'సీతాపయనం'. శ్రీరామ్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ ఫిల్మ్స్ పతాకంపై రూపొందుతోంది. ఈ చిత్రంలో కీలకపాత్ర పోషిస్తున్న హీరో ధ్రువ సర్జా ఫస్ట్‌లుక్‌ను శ్రీరామనవమి సందర్భంగా చిత్రబృందం విడుదల చేసింది. తీక్షణమైన చూపులతో కదన రంగంలోకి దిగుతున్నట్టు ఆయన కనిపించారు. ఈ చిత్రంలో ఐశ్వర్యా అర్జున్ కథానాయిక. నిరంజన్, సత్యరాజ్, ప్రకాశ్‌రాజ్, కోవై సరళ కీలకపాత్రల్లో కనిపించనున్నారు. సంగీతం: అనుప్ రూబెన్స్, సినిమాటోగ్రఫీ: జి. బాలమురుగన్, ఎడిటర్: ఆయూబ్‌ఖాన్

ఓ రామ శ్రీరామ..



బాలీవుడ్ నటుడు సన్నీ డియోల్ హీరోగా గోపీచంద్ మలినేని దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'జాట్'. సయామీ ఖేర్, రెజీనా కాసాండ్రా హీరోయిన్లు. మైత్రీ మూవీ మేకర్స్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, జీ స్టూడియోస్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. థియేటర్లలో ఈనెల 10న విడుదలవుతోంది. శ్రీరామ నవమి సందర్భంగా మేకర్స్ ఈ చిత్రం నుంచి 'ఓ రామా శ్రీరామ..' అనే పాటను విడుదల చేశారు. సంగీత దర్శకుడు థమన్ స్వరాలు అందించగా, ధనుంజయ్ ఆలపించారు.

శంకుస్థాపనకు సిద్ధమవుతున్న చంద్రబాబు నివాసం

మంగళగిరి, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): రాజధాని అమరావతిలో సీఎం చంద్రబాబు సొంతిల్లు ఏర్పాటుచేసుకుంటున్నారు. దీనికి సంబంధించి వెలగపూడి పరిధిలో ఎన్-11, ఈ-6 రోడ్డు జంక్షన్‌లో ఐదెకరాల స్థలంలో ఈ నెల 9న ఇంటి నిర్మాణ పనులకు భూమిపూజ చేయనున్నారు. దీనికి సంబంధించి ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. వారం రోజులుగా సదరు స్థలంలో ఎక్స్‌కవేటర్ల సాయంతో జంగిల్



చంద్రబాబు ఇంటి నిర్మాణంలో భాగంగా బోర్‌వెల్‌ను ఏర్పాటు చేస్తున్న దృశ్యం

క్లియరెన్స్ పనులను చేపట్టి పూర్తిచేశారు. భూమి చదును పనులను కూడా జరిపించారు. ఆదివారం ఆ స్థలంలో బోరు వేయించే కార్యక్రమాన్ని ఆరంభించారు. మొత్తం 25 వేల చదరపు గజాల విస్తీర్ణం కలిగిన స్థలంలో నివాసం, క్యాంప్ కార్యాలయంతో పాటు వర్కర్స్ నివాసాలు, గార్డెన్ వంటి సౌకర్యాలను కల్పిస్తారని తెలిసింది. ఈ స్థలం మీదగా వెళ్తున్న హెచ్‌టీ లైన్లను మార్చే పనులను చేపట్టాల్సి ఉంది. భూమిపూజ కార్యక్రమం పూర్తయిన వెంటనే పనులను వేగంగా చేపట్టేందుకు అవసరమైన నిర్మాణ సామగ్రి, భారీయంత్రాలను సైతం ఇప్పటికే ఆ పరిసర ప్రాంతాలకు తరలించారు. వర్కర్లకు, ఇంజనీరింగ్ అధికారుల కోసం షెడ్లను సిద్ధం చేశారు. నిర్మాణ పనుల కాంట్రాక్టును ఎస్ఎస్ఆర్ సంస్థకు అప్పగించినట్లు తెలిసింది.

విద్యుదాఘాతంతో రైతు మృతి



కృష్ణారెడ్డి మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ తిరుపతిరావు

రేపల్లె,కర్లపాలెం, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ షాక్‌తో రైతు మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. కర్లపాలెం మండలం పెద్దపులుగువారి పాలెంకు చెందిన అక్కల కృష్ణారెడ్డి (47) నిజాంపట్నం మండలం పరిధిలో పామర్రి గ్రామంలో రొయ్యల చెరువు సాగు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రొయ్యల చెరువు లోని ఫ్యాన్ పనిచేయకపోవడంతో బాగు చేసే నిమిత్తం ఫ్యాన్ దగ్గరకు వెళ్లాడు. దీంతో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. కృష్ణారెడ్డికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. సంఘటన స్థలానికి నిజాంపట్నం ఎస్ఐ కందుల తిరుపతిరావు చేరుకుని మృతదేహంను పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

అజరామరమైనది రంగస్థలం

● సినీ నటుడు అజయ్ ఘోష్

● మూడోరోజు కొనసాగిన పుచ్చలపల్లి సుందరయ్య నాటికల పోటీలు

యడ్లపాడు, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి) : వెబ్ సిరీస్‌లు, టీవీ సీరియల్స్, సినిమాలు, సాంకేతిక విప్లవం ఎన్ని వచ్చినా రంగస్థలానికి సాటి రావని, అది అజరామరమైనది, మరణంలేనిదని సినీ నటుడు అజయ్ ఘోష్ అన్నారు. యడ్లపాడు పుచ్చలపల్లి సుందరయ్య కళానిలయం ఆధ్వర్యంలో జాతీయస్థాయి ఆహ్వాన నాటికల పోటీలు మూడో రోజైన ఆదివారం కూడా కొనసాగాయి. ఈ సందర్భంగా అజయ్ ఘోష్ మాట్లాడుతూ సమాజంలో మార్పును తెచ్చేందుకు కళాకారులను, రచయితలను, కళాభిమానులను ప్రోత్సహిస్తూ నాటిక పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. రంగస్థలం ద్వారా వచ్చిన నటీనటులు దీర్ఘకాలం పరిశ్రమలో మనగలుగుతారన్నారు. అనంతరం మూడు నాటికలు ప్రదర్శితమయ్యాయి. పోటీలను తిలకించేందుకు వచ్చిన ప్రేక్షకులతో కళా ప్రాంగణం కిక్కిరిసి పోయింది. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు, కళానిలయం అధ్యక్షులు ముత్తవరపు సురేష్‌బాబు, ప్రధానకార్యదర్శి ముత్తవరపు రామారావు, ఉపాధ్యక్షులు జరుగుల శంకరరావు తదితరులు పాల్గొన్నారు.



నాటిక పోటీలను తిలకించేందుకు వచ్చిన ప్రేక్షకులతో కిక్కిరిసిన కళా ప్రాంగణం

చిన్న సమస్యలకే స్థైర్యం కోల్పోయిన కూతురు 'నాన్నా నేనొచ్చేస్తా' పుట్టింటికి..

తల్లిదండ్రులు తమ పిల్లలకు సమాజంపై అవగాహన కల్పించకుండా అపారమైన ప్రేమానురాగాలతో పెంచితే అది వారి భవిష్యత్‌పై ఎలాంటి దుష్ప్రభావాన్ని చూపుతుందో తెలియచేసే కళారూపమే 'నాన్నా నేనొచ్చేస్తా' నాటిక. పెళ్ళికి ముందు ఆడ పిల్లలకు అపరిమితమైన స్వేచ్ఛను ఇవ్వడంతోపాటు వారు కోరినవన్నీ ఇచ్చి కష్టం తెలియకుండా పెంచుతారు. వివాహానంతరం కాపురంలో వచ్చే చిన్న చిన్న మనస్పర్థలను తట్టుకోలేక మానసిక స్థైర్యం కోల్పోయి 'నాన్నా నేను వచ్చేస్తున్నా' అంటూ పుట్టింటి బాట పడుతూ తమ జీవితాలను చిన్నాభిన్నం చేసుకుంటున్నారంటూ హెచ్చరిస్తూ సందేశాత్మకంగా సాగిన నాటిక ఇది. అమృతలహరి థియేటర్స్, గుంటూరు వారు ప్రదర్శించిన ఈ నాటికను తాళాబత్తుల వెంకటేశ్వరరావు రచించగా, అమృత, లహరిలు దర్శకత్వం వహించారు.



బ్రహ్మస్వరూపం నాటికలోని సన్నివేశం

ప్రతికూల శక్తుల నుంచి ధర్మాన్ని కాపాడేదే 'బ్రహ్మ స్వరూపం'

ప్రశాంతమైన జీవితంలోకి ఊహించని కష్టాలు ప్రవేశించి ప్రతికూల శక్తుల రూపంలో విఘాతం కలిగిస్తాయి. ఆ సమయంలో మనం నిరాశ, నిస్పృహలతో ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతుండగా విధి భయంకరమైన పరీక్షగా మారుతుందని చాటిచెప్పే నాటిక 'బ్రహ్మ స్వరూపం' ఇతివృత్తం. విషమ పరిస్థితుల్లో ధర్మాన్ని నిలబెట్టేందుకు బ్రహ్మ స్వరూపం ప్రత్యక్షమై తుది న్యాయాన్ని ప్రసాదిస్తాడు. స్వచ్ఛమైన దృష్టితో చూసినప్పుడు మనసుకు నచ్చిన జీవితం మన ముందు సాక్షాత్కరిస్తుందని తెలియచేసే నాటిక. మైత్రి కళానిలయం. విజయవాడవారు ప్రదర్శించిన ఈ నాటికను శ్రీస్నిగ్ధ రచించగా టీవీ పురుషోత్తం దర్శకత్వం వహించారు.

వరుసలతో పిలిస్తే బంధం బలపడుతుందని తెలిపే కథనమే 'బావా ఎప్పుడు వచ్చితీవు'

కుటుంబ వ్యవస్థలో అమ్మ, నాన్న, చెల్లి, అక్క బావ అనే పిలుపులతో బంధాలు, బాంధవ్యాలు బలపడతాయి. ప్రేమానురాగాలు వర్ధిల్లుతాయని సందేశాన్నిస్తూ సాగుతుంది యడ్లపాడు మానవత వారు ప్రదర్శించిన 'బావా ఎప్పుడు వచ్చితీవు' నాటిక. వరుసలు కలిపి పిలిచే అమాయకపు భార్య, అపోహ, అభద్రతా భావం కలిగిన భర్త మధ్య కొన్ని విచిత్ర సంఘటనలు చోటుచేసుకుంటాయి. ఆయా సంఘటనలన్నీ కడుపుబ్బ నవ్విస్తూనే ఎంతో సున్నితంగా కనువిప్పు కలిగిస్తుంది. ఆద్యంతం హాస్యరస భరిత సంఘటనల సమాహారమైన ఈ నాటికను స్వర్గీయ పీవీ భవాని ప్రసాద్ రచించగా, జరుగుల రామారావు దర్శకత్వం వహించారు.

తామర పూల కోసం వెళ్లి విద్యార్థి మృతి



తోట లక్ష్మణ్ (ఫైల్)

వినుకొండ టౌన్, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): చెరువులో తామర పూలకోసమని వెళ్లి పదో తరగతి విద్యార్థి మృతిచెందిన సంఘటన మండలంలోని నడిగడ్డలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు... గ్రామంలోని జిల్లాపరిషత్ పాఠశాలలో ఇటీవల పదో తరగతి పూర్తిచేసుకుని పండుగ సందర్భంగా తామర పూలు కోసేందుకు తోటి విద్యార్థులతో కలిసి చెరువులోకి దిగడంతో తోట లక్ష్మణ్ (15) నీటిలో మునిగాడు. కుటుంబసభ్యులు సంఘటనా స్థలానికి చేరుకుని వినుకొండలోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. మృ తదేహాన్ని స్వగ్రామం తరలించారు. తోట కోటయ్య, మంగమ్మ లకు కుమారుడు, కుమార్తె కలరు. కుమారుడు లక్ష్మణ్ మృతితో కుటుంబసభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపించారు. సంఘటనపై పోలీసులకు ఎటువంటి ఫిర్యాదు చేయలేదు.

రౌడీషీటర్ లడ్డుపై హత్యాయత్నం కేసు

◆ అరెస్టు.. 17 వరకు రిమాండ్

తెనాలి రూరల్,ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): మహిళపై దాడిచేసి హత్యాయత్నానికి ప్రయత్నించిన రౌడీషీటర్ సముద్రాల పవన్ కుమార్ అలియాస్ లడ్డుపై రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదయింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కోపల్లె గ్రామానికి చెందిన సంధ్యారాణి తెనాలి చెంచుపేటలో ఓ ప్రైవేట్ సంస్థలో టెలీకాలర్‌గా పనిచేస్తుంది. కొంత కాలం క్రితం పవన్ కుమార్‌తో పరిచయం ఏర్పడింది. అప్పటి నుంచి ఫోన్‌లో మాట్లాడుకుంటున్నారు. ఇటీవల పవన్‌కుమార్ ఫోన్ చేసినా సంధ్యారాణి ఎత్తడం లేదు. శుక్రవారం విజయవాడలో నూతన బ్రాంచ్ ప్రారంభం ఉండటంతో సంధ్యారాణి అక్కడకు వెళ్లింది. ఇది తెలుసుకున్న పవన్‌కుమార్ (లడ్డు) విజయవాడ వెళ్లి ఆమెను ఫోన్ ఎత్తడం లేదంటూ అతడి కారు ఎక్కిం చుకుని తెనాలి మండలం అంగలకుదురు శివారు తోటల్లోకి తీసుకువెళ్లి విచక్షణారహితంగా దాడి చేశాడు. రక్తగాయాలతో ఉ న్న ఆమె భర్త సాయంతో ఓ ప్రైవేట్ వైద్యశాలకు వెళ్లి చికిత్స అనంతరం రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు హత్యాయత్నం కేసు నమోదు చేశారు. అనంతరం అతనిని అదుపులోకి తీసుకుని జడ్జి ఎదుట ప్రవేశ పెట్టగా ఈ నెల 17 వరకు రిమాండ్ విధించినట్లు రూరల్ ఎస్ఐ ప్రతాప్‌కుమార్ తెలిపారు.

రోడ్డుప్రమాదంలో తల్లి, కుమారుడు మృతి

బాపట్ల, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి) : బైపాస్‌రోడ్డులో బైక్‌పై వెళుతున్న వారిని ట్రాక్టర్ ఢీకొట్టడంతో ఓ వ్యక్తి అక్కడికక్కడే మరణించగా చికిత్స పొందుతూ మహిళ మృతిచెందిన సంఘటన ఆదివారం రాత్రి జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం ముత్తాయపాలెం గ్రామానికి చెందిన పేర్ల శివయ్య(45) టీటీడీ కల్యాణ మండపం దగ్గర కొబ్బరికాయల వ్యాపారం చేస్తుంటాడు. రాత్రి తన తల్లి చిట్టెమ్మ(75)ను బైక్ ఎక్కించుకుని జగనన్నకాలనీ మీదగా బైపాస్‌లో మచ్చావారిపాలెం అడ్డరోడ్డు దగ్గరకు వెళ్ళేసరికి ట్రాక్టర్ ఢీకొట్టింది. దీంతో శివయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. తీవ్రగాయాలైన తల్లి చిట్టెమ్మ ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతిచెందింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సోషలిస్టు నేత పాపిరెడ్డి మృతి

● సంతాపం తెలిపిన పలువురు ప్రముఖులు



మోదుగుల పాపిరెడ్డి (ఫైల్)

గుంటూరు, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ సోషలిస్టు నాయకుడు, న్యాయవాది మోదుగుల పాపిరెడ్డి(88) మృతి చెందారు. ఆదివారం గుంటూరు నగరంలోని తన స్వగృహంలో ఆయన కన్నుమూశారు. పాపిరెడ్డి మాజీ ఎంపీ, ఎమ్మెల్యే మోదుగుల వేణుగోపాలరెడ్డి తండ్రి. పాపిరెడ్డి అంత్యక్రియలు సోమవారం నిర్వహిస్తామని కుటుంబ సభ్యులు తెలిపారు. పాపిరెడ్డి ఎమర్జన్సీ సమయంలో జైలుకు కూడా వెళ్లారు. తుళ్లూరు మండలంలోని పెదపరిమి గ్రామానికి చెందిన పాపిరెడ్డి జాతీయ స్థాయిలో ప్రముఖ సోషలిస్టు నాయకులతో సన్నిహిత సంబంధాలు కలిగివుండేవారు. ఆ తర్వాత ఆయన గుంటూరు జిల్లా కోర్టులో న్యాయవాది వృత్తిని చేపట్టి సుదీర్ఘకాలం కొనసాగారు. పాపిరెడ్డి మృతిపై రాజ్యసభ మాజీ సభ్యుడు డాక్టర్ యలమంచిలి శివాజీ సంతాపం తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు. ఎమర్జన్సీ సమయంలో తాను, పాపిరెడ్డి ఒకే జైలులో ఉన్నామని ఆనాటి చీకటి రోజులను గుర్తు చేసుకొన్నారు. పాపిరెడ్డి తన రాజకీయ జీవితంలో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా చిరకాలం పోరాడారని చెప్పారు.

పులిచింతల సమాచారం

అచ్చంపేట, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి) : పులిచింతల ప్రాజెక్టులో ఆదివారం 30.23 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్టు పులిచింతల ప్రాజెక్టు ఏఈ రాజు తెలిపారు. ఎగువ నుంచి ఎనిమిది వందల క్యూసెక్కుల నీరు ప్రాజెక్టుకు చేరుతుంది. ప్రాజెక్టు వద్ద మూడు వందల క్యూసెక్కుల నీరు లీకుల ద్వారా దిగువ కృష్ణకు విడుదల అవుతున్నాయి.

దేవుని యందు నిరీక్షణ కలిగివుండాలి

బిషప్ భాగ్యయ్య

మంగళగిరి, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): ప్రతి మనిషి దేవుని యందు నిరీక్షణ కలిగి జీవించాలని గుంటూరు బిషప్ రెవరెండ్ చిన్నాబత్తిని భాగయ్య వుద్బోధించారు. నిరీక్షణ కలిగివున్నవానికి జీవితంలో నిరాశే వుండదని ఆయన చెప్పారు. పెదవడ్లపూడిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పునీత మిఖాయిల్ చర్చిలో ప్రతి 25 ఏళ్లకు నిర్వహించే జూబ్లీ వేడుకలలో భాగంగా ఆదివారం నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనా కార్యక్రమంలో ఆయన పాల్గొని దేవుని వాక్యాన్ని వినిపించారు. దేవుని పట్ల భయభక్తులను కలిగివున్న వారికి దేవుడు అత్యున్నతంగా ఉదారంగా తనదైన దయను ప్రసాదించడంతోపాటు ఆపద నుంచి రక్షిస్తాడన్నారు. ఈ సందర్భంగా చర్చిలో ఆదివారం ఉదయం ఆరు నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ప్రత్యేక ఆధ్యాత్మిక ప్రార్థనలను నిర్వహించారు. మంగళగిరి, తాడేపల్లి, కేసీవర్క్స్, చిలువూరు, చినకాకాని, కాజ, నంబూరు, పెదవడ్లపూడి, నూతక్కి, ఆత్మకూరు గ్రామాలకు చెందిన ఆర్‌సీఎం చర్చి నిర్వాహకులైన పదిమంది విచారణ గురువులు తమతమ మందిరాల తాలూకు విశ్వాసులతో కలిసి కాలినడకన దివ్య సత్ప్రసాద ప్రభువుతో వడ్లపూడిలోని మిఖాయిల్ పుణ్యక్షేత్రానికి ప్రదర్శనగా తరలివచ్చారు.. మరో 21 మంది గురువులు, 64 మంది నన్స్ కూడ ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ వేడుకలకు వివిధ ప్రాంతాల నుంచి మొత్తం ఏడు వేలమంది భక్తులు హాజరుకాగా వారందరికీ పుణ్యక్షేత్రంలో భోజన సదుపాయాలను కల్పించారు. గుంటూరు మేత్రాసనంలో ఆగస్టు అయిదో తేదీన కూడ ఈ తరహా ప్రత్యేక ప్రార్థనా వేడుకలను నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాలలో ఫాదర్‌లు శౌరిబాబు, అంథోని, బాల, చిన్నప్ప, థామస్, సురేష్, జెరూమ్, ప్రవీణ్ పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న గుంటూరు బిషప్ చిన్నాబత్తిన భాగ్యయ్య

సాగర్ ప్రాజెక్ట్ నీటి సమాచారం

విజయపురిసౌత్, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నీటి మట్టం ఆదివారం నాటికి 516.60 అడుగులు ఉంది. ఇది 143.14 టీఎంసీలకు సమానం. కుడి కాలువ ద్వారా 3031 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 4949 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1800, మొత్తం ఔట్‌ఫ్లో వాటర్‌గా 9790 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.4.40 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	121, 129, 140
చికెన్ విత్ స్కిన్(కిలో)	228.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	238.00



తలంబ్రాల వేడుక

కళ్యాణం.. కమనీయం..

భద్రాద్రిలో వైభవంగా సీతారాముల పరిణయం

దక్షిణ అయోధ్యగా భాసిల్లుతున్న భద్రాచలంలో సీతారాముల కల్యాణం వైభవంగా జరిగింది. ఈ వేడుకకు సీఎం రేవంత్‌రెడ్డి దంపతులు పట్టువస్త్రాలు సమర్పించగా పలువురు ప్రముఖులు హాజరయ్యారు.

భక్తి పారవశ్యంలో సినీ నటి కొణిదెల నిహారిక

ముత్యాల తలంబ్రాలు తీసుకొస్తున్న దేవదాయశాఖ మంత్రి కొండా సురేఖ

కల్యాణ వేడుకలో సీఎం రేవంత్‌రెడ్డి దంపతులు, డిప్యూటీ సీఎం భట్టి దంపతులు

టీటీడీ తరపున పట్టువస్త్రాలు సమర్పిస్తున్న చైర్మన్ బీఆర్ నాయుడు



కల్యాణం అనంతరం తిరువీధి సేవకు బయలుదేరిన సీతారాములు



రామాలయంలో అర్చక బృందంతో సీఎం రేవంత్‌రెడ్డి దంపతులు

పల్నాడు వార్తలు

మాచర్ల ◆ గురజాల ◆ సత్తెనపల్లి ◆ పెదకూరపాడు



పిడుగురాళ్లలో శోభాయాత్ర నిర్వహిస్తున్న భక్తులు

వైభవంగా శోభాయాత్ర

● వాడవాడలా శ్రీరామనవమి వేడుకలు

పిడుగురాళ్ల, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి): శ్రీరామనవమి పండుగ సందర్భంగా ఆదివారం పట్టణంలో శోభాయాత్ర వైభవంగా నిర్వహించారు. స్థానిక వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవాలయం నుండి శోభాయాత్ర ప్రారంభమై పట్టణంలోని ప్రధాన రహదారుల గుండా గంగమ్మతల్లి దేవాలయం వరకు చేరుకొని తిరిగి జానపాడురోడ్డులోని వాసవి అమ్మవారి దేవాలయం వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామివారిని ఊరేగిస్తూ జైశ్రీరామ్ అంటూ శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కేవీ సుబ్బారావు, పాండురంగ శ్రీను, వడ్డవల్లి సర్వేశ్వరరావు, కనిగిరి శ్రీను, భవనాశి యల్లారావు, వడ్డవల్లి సాంబశివరావు, నూతి నారాయణ, యేలూరి శశికుమార్, మద్దాళి సుబ్బయ్య, యేలూరి చంద్రశేఖర్, చింతలపూడి అశోక్‌కుమార్ పాల్గొన్నారు. శోభాయాత్రలో యరపతినేని యువసేన అధ్యక్షుడు వున్నం సురేష్ 2వేలమంది భక్తులకు పాన కం, మంచినీరు పంపిణీ చేశారు.

● శ్రీరామనవమి సందర్భంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో వాడవాడలా వేడుకలు వైభవంగా జరిగాయి. కొండమోడు సమీపంలోని సీతారామస్వామి దేవాలయం, పట్టణంలోని ఐలాండ్ సెంటర్, కన్యకాపరమేశ్వరి దేవాలయం, వాసవి కల్యాణమండపం, మార్కెట్‌యార్డు వద్ద ఆంజనేయస్వామి దేవాలయం, నాగులగుడి, పిల్లుట్లశివారులో వేడుకలలో ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పూజలు నిర్వహించారు. అనంతరం ఆయా దేవాలయాల్లో అన్నదాన కార్యక్రమాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమాలలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పులుకూరి కాంతారావు, డాక్టర్ వున్నం నాగమల్లికార్జునరావు, పాండురంగ శ్రీను, వడ్డవల్లి సర్వేశ్వరరావు, కనిగిరి శ్రీను, జూలకంటి సుబ్రహ్మణ్యం, ఎల్‌వీఆర్, జి.వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, వి.సాంబశివరావు, కె.హరి పాల్గొన్నారు.



నవమి వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే యరపతినేని

కొత్త గణేషునిపాడు వేడుకల్లో ఎమ్మెల్యే

మాచవరం, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు గ్రామాల్లో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిగాయి. మాచవరం, చెన్నాయపాలెం, వేమవరం, పిన్నెల్లి, మోర్జంపాడు, పిల్లుట్ల, మల్లవోలు తదితర గ్రామాల్లో సీతారాముల కల్యాణాన్ని నిర్వహించారు. కొత్త గణేషునిపాడులో పిడుగురాళ్ళ ఆర్యవైశ్య సంఘం నాయకులు కనిగిరి శ్రీనివాసరావు జరిగిన నవమి వేడుకల్లో ఎమ్మెల్యే యరపతినేని పాల్గొన్నారు.

కన్నుల పండువగా కల్యాణం

దాచేపల్లి, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి): సీతారాముల కల్యాణం దాచేపల్లిలోని రామాలయంలో వైభవంగా జరిగింది. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు సాయ వెంకటపతి, తాటిపర్తి కోటిరెడ్డి, గుండా శివుడు, గోలి వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో భారీగా అన్నదానం చేశారు. నారాయణపురంలోని వాటర్‌ట్యాంక్ రామాలయం, పాత రామాలయం గుడి వద్ద అన్నదానం చేశారు. పెదగార్లపాడు, కేసానుపల్లి, తక్కెళ్ళపాడు, తంగెడ, ముత్యాలంపాడు గ్రామాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గామాలపాడులో భారీగా అన్నదానం, స్వామి కల్యాణాలు నిర్వహించారు.

కన్నుల పండువగా నవమి వేడుకలు

వెల్దుర్తి, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): వెల్దుర్తిలో శ్రీరామనవమి వేడుకలు ఆదివారం వైభవంగా నిర్వహించారు. స్థానిక కోదండ రామాలయంలో నిర్వహించిన సీతారాముల కల్యాణంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, శోభారాణి దంపతులు పాల్గొన్నారు. స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. కల్యాణమూర్తులను ఎమ్మెల్యే జూలకంటి దంపతులు స్వయంగా మండపానికి తీసుకొచ్చారు. కల్యాణం అనంతరం తీర్థప్రసాదాలు అందించారు. మండలగ్రామాల్లో శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

మాచర్ల పట్టణంలో..

మాచర్లటౌన్, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి): మాచర్ల పట్టణంలో శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీకోదండ రామాలయం వద్ద స్వామివార్ల కల్యాణాన్ని వైభవంగా జరిపారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. శ్రీరామనవమి సందర్భంగా మాచర్లలో వీహెచ్‌పీ, ఆర్‌ఎస్‌ఎస్, భజరంగదళ్, శివశక్తి, హైందవశక్తి ఆధ్వర్యాన శ్రీరామనవమి శోభాయాత్ర నిర్వహించారు. కనకంటి కోటేశ్వరరావు నేతృత్వంలో పట్టణంలో పెద్దఎత్తున్న బైకు ర్యాలీ జరిపారు. స్థానిక కోదండ రామాలయం నుంచి బైకు ర్యాలీ పార్కు సెంటర్ మీదుగా నెహ్రూనగర్, రాయవరం జంక్షన్ తిరిగి రింగురోడ్డు వరకు కొనసాగింది. యువత జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు హాజరయ్యారు.

● ప్రజల జీవితాల్లో శ్రీరామనవమి పర్వదినం ఆయురారోగ్యాలు, సుఖశాంతులు నింపాలని టీడీపీ సీనియర్ నేత, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు ఆకాంక్షించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ శ్రీరాముని ధర్మంను గుర్తుచేసే పండుగే శ్రీరామనవమి అని యాగంటి అన్నారు.

● కారంపూడి, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): మండలంలో శ్రీరామనవమి వేడుకలు ఆర్యవైశ్య సంఘం, యువజన సంఘం సంయుక్తంగా నిర్వహించారు. పట్టణంలోని అంకాళమ్మ దేవాలయం వద్ద చలువ పందిరిలో వైభవంగా సీతారాముల కల్యాణం జరిపారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు మద్దు హనుమంతురావు, నగరేశ్వరస్వామి దేవస్థానం అధ్యక్షుడు శ్రీనివాసరావు, ఆర్యవైశ్య యువజన సంఘ అధ్యక్షుడు సముద్రాల సాయి, వాసవీ క్లబ్ జోన్ చైర్మన్ భవిరిశెట్టి రామారావు, వీహెచ్‌పీ అధ్యక్షుడు నరసింహారావు, చీతిరాల వెంకట కోటేశ్వరరావు, ఆత్మకూరు రామకృష్ణ, వెచ్చా వరలక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు. ఇందిరాగాంధీ బొమ్మ సెంటర్లో సీతారామకల్యాణాన్ని నిర్వహించారు. టీడీపీ పట్టణ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ, చప్పిడి రాము, నీటిపారుదల శాఖ ఏఈ యరపతినేని రామయ్య తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీరాముని శోభాయాత్ర

కారంపూడి, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి): శ్రీరామనవమి సందర్భంగా కారంపూడి పట్టణంలో శోభాయాత్ర నిర్వహించారు. గాంధీబొమ్మ సెంటర్, ప్రసన్నాంజనేయస్వామి దేవాలయం, చెక్‌పోస్టు సెంటర్ మీదుగా అంకాళమ్మ దేవాలయం వరకు ఈ యాత్ర సాగింది. ప్రధాన రహదారుల్లో కాషాయ జెండాలతో బైకు ర్యాలీ జరిపారు.

● దుర్గి, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి): మండలంలో శ్రీరామనవమి వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. దుర్గి, ధర్మవరం గ్రామాల్లోని రామాలయాల్లో సీతారాముల కల్యాణం వైభవంగా జరిపారు. సాయంత్రం ప్రధాన రహదారుల్లో ఉత్సవమూర్తులను ఊరేగించారు. పలుచోట్ల మహిళలు కోలాట ప్రదర్శనలు జరిపారు.

● గురజాలటౌన్, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి): గురజాల మండలంలో శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సీతారాముల కల్యాణం జరిపించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి కల్యాణాన్ని వీక్షించారు.

● రెంటచింతల, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి): శ్రీరామనవమి వేడుకలు ఆదివారం మండలంలోని 11 గ్రామాల్లో వైభవోపేతంగా నిర్వహించారు. వివిధ ఆలయాల వద్ద చలువ పందిళ్లు వేసి భారీగా అన్నదానం చేపట్టారు. ఉదయం 6 గంటల నుంచి సీతారామ లక్ష్మణ సమేత ఆంజనేయస్వామికి పంచామృతాభిషేకాలు, విశేష పూజలు చేశారు. 12 గంటల సమయంలో సీతారాముల కల్యాణం నేత్రపర్వంగా నిర్వహించారు. రెంటచింతల శివాలయం నుంచి వరుసగా నాల్గవ సంవత్సరం శోభాయాత్ర నిర్వహించారు.



వెల్దుర్తిలో సీతారాముల కల్యాణంలో ఎమ్మెల్యే జూలకంటి దంపతులు



రెంటచింతలలో శోభాయాత్ర నిర్వహిస్తున్న దృశ్యం

భక్తిశ్రద్ధలతో శ్రీరామనవమి వేడుకలు

సత్తెనపల్లి, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి): సత్తెనపల్లిలో ఆదివారం అన్ని వార్డుల్లో శ్రీరామనవమి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పలు వార్డుల్లో సీతారాముల కల్యాణాన్ని నిర్వహించారు. గడియారస్తంభం సెంటర్, మేదర సంఘం, రాజులకాలనీ, 25వ వార్డులోని రామాలయాల్లో భక్తులు సీతారాముల కల్యాణాన్ని నిర్వహించారు. మహారాష్ట్రవీధిభక్తాంజనేయస్వామి, వడ్డవల్లి ఆంజనేయస్వామి ఆలయాల్లో నవమి వేడుకలునిర్వహించారు.

● రాజుపాలెం, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి): మండలంలోని అన్ని గ్రామాల్లో నవమి వేడుకలను ఆదివారం వైభవంగా నిర్వహించారు. రాజుపాలెం, బలిజేపల్లి, ఆకుల గణపవరం, ఉప్పలపాడు, నెమలిపురి, కోటనెమలిపురి, అనుపాలెం తదతర గ్రామాలలో సీతారామ స్వామి వార్ల కల్యాణం వైభవంగా జరిగింది.

● సత్తెనపల్లి రూరల్, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి): మండలంలోని అన్ని గ్రామాలలో శ్రీరామనవమి వేడుకలను ప్రజలు ఆదివారం వైభవంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాలలోని ప్రధానకూడళ్ళ వద్ద చలువ పందిళ్ళు వేసి సీతారాముల కల్యాణాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. రామాలయాలలో కూడా కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీరామనామస్మరణతో గ్రామాలు మారుమోగాయి.

● ముప్పాళ్ళ, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి): శ్రీరామనవమి వేడుకలను మండల ప్రజలు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. గ్రామాలలో సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని భక్తులు వైభవంగా జరిపించారు. ముప్పాళ్ళ, దమ్మాలపాడు, మాదల, నార్నెపాడు గ్రామాలలో భక్తులు స్వామివారి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు.

● నకరికల్లు, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి): శ్రీరామనవమి వేడుకలను ఆదివారం మండలంలోని అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. చలువపందిళ్ళు ఏర్పాటుచేసి పానకం, వడపప్పు పంపిణీ చేశారు.

కమనీయం.. సీతారాముల కల్యాణం

● వేడుకగా కల్యాణోత్సవాలు

క్రోసూరు, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): శ్రీరామనవమి సందర్భంగా ఆదివారం 88తాళ్ళూరు కోదండ రామాలయంలో సీతారామ కల్యాణమహోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా క్షత్రియ సేవా సంఘం అధ్యక్షులు జీ బలరామ కృష్ణంరాజు పాల్గొన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో నవమి కల్యాణమహోత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. క్రోసూరులోని ఎన్‌టీఆర్ విగ్రహం వద్ద, దొడ్లేరు, అనంతవరం, వీసపాడు గ్రామాల్లోనూ ఘనంగా కల్యాణాలు నిర్వహించారు. క్రోసూరులోని ఆంజనేయస్వామి విగ్రహం, సిద్దిపాలెం ఆంజనేయస్వామి దేవాలయంలోను నవమి ఉత్సవాలు జరిపారు.

● అమరావతి, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి): మండల గ్రామాలలో శ్రీసీతారాముల కల్యాణమహోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. రామాలయాలలో ప్రత్యేక మండపాలు ఏర్పాటుచేసి కల్యాణాన్ని నిర్వహించారు. అమరావతిలోని పలు ఆలయాలు, వైకుంఠపురంలోని వేంకటేశ్వరస్వామి ఆలయం, లింగాపురంలోని రామాలయం, ధరణికోటలోని తూర్పు, పడమర వీధి రామాలయాలు, అత్తలూరు, మునగోడు, దిడుగు, ముత్తాయపాలెం, పెద మద్దూరు, ఎండ్రాయి, ఉంగుటూరు, మండెపూడి తదితర గ్రామాలలో స్వామివార్ల కల్యాణం జరిగింది. వైకుంఠపురం, మునగోడు గ్రామాలలో అన్నదానం చేశారు.

పానకం పంపిణీ చేసిన ముస్లింలు

పెదకూరపాడు, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి): కుల, మతాలకు అతీతంగా శ్రీరామనవమి రోజున టీడీపీ మైనార్టీ సెల్ ప్రతినిధుల ఆధ్వర్యంలో పెదకూరపాడులో ముస్లింలు పానకం పంపిణీ చేశారు. కార్యక్రమంలో పెదకూరపాడు మండల టీడీపీ అధ్యక్షుడు అర్తిమళ్ళ రమేష్, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ వడ్లమూడి అప్పారావు, టీడీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి షేక్‌ముంతాజ్, మాజీ ఎంపీపీ బీ రామగోపాలరావు, క్లస్టర్ ఇన్‌చార్జ్ షేక్ అజ్ముల్లా, షేక్ మస్తాన్ షరీఫ్, మైనార్టీ నేతలు షేక్ దిలీప్, బూత్ కన్వీనర్ పఠాన్ షబ్బీర్, షేక్ హోటల్ రఫీ, టీడీపీ నేతలు కరణం శ్రీనివాసరావు, గల్లా శివ తదితరులు పాల్గొన్నారు. పెదకూరపాడు పాత ఎస్‌బీఐ రామాలయం వద్ద అన్నదానం చేశారు. దళితవాడలో రామాలయం వద్ద రాముల వారిస్తంభాన్ని కారంపూడి ఆచారవంతులు భజనలు, కత్తులతో సేవచేశారు. మండలంలోని పలు గ్రామాల్లో నవమి ఉత్సవాలను భక్తులు ఘనంగా నిర్వహించారు.

● బెల్లంకొండ, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు గ్రామాల్లో సీతారాముల కల్యాణం దేవదాయ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బెల్లంకొండ కోదండ రామాలయం, వన్నాయపాలెం, పాపాయపాలెం, వెంకటాయపాలెం, బెల్లకొండ క్రాస్‌రోడ్డు వద్ద సీతారాముల కల్యాణాన్ని వైభవంగా జరిపారు. బెల్లంకొండ దేవదాయ శాఖ గ్రూపు మేనేజర్ వెంకటేశ్వర్లరెడి పాల్గొన్నారు.

● అచ్చంపేట, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి): అచ్చంపేటలోని సీతారామస్వామి ఆలయంలో నవమి వేడుకలు శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి వర్తక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. స్వామివారి కల్యాణ మహోత్సవంలో 25 జంటలు పాల్గొన్నారు. వర్తకసంఘం అధ్యక్షుడు అన్నవరపు సీతారామస్వామి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. మండలంలోని అనేక గ్రామాల్లో సీతారామ స్వామి ఉత్సవ విగ్రహాలకు ఊరేగింపు నిర్వహించారు.



వైకుంఠపురంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివార్ల కల్యాణం



పెదకూరపాడు: 75 తాళ్ళూరులో ప్రత్యేక అలంకరణలో సీతారామ, లక్ష్మణ స్వాములు

కండ్లకుంటలో స్వచ్ఛ భారత్

నకరికల్లు, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి): బాపట్ల వ్యవసాయ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఆదివారం కండ్లకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, పశు వైద్యశాల ప్రాంగణంలో పరిసరాలను శుభ్రం చేసి స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రత ఆవశ్యకతను ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ నాన్సీ జాస్మిన్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ జీ విజయ కుమార్ పాల్గొన్నారు.

11 నుంచి స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తుల ఆహ్వానం

నకరికల్లు, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి): ఈనెల 11వ తేదీ నుంచి మే నెల 20వ తేదీ లోగా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీపై ప్రభుత్వం అందించే రుణాలకు స్వయం ఉపాధి పథకాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో జీ కాశయ్య కోరారు. మెడికల్ షాపు, మెడికల్ ల్యాబ్, ఎలక్ట్రిక్ బ్యాటరీ చార్జింగ్ యూనిట్, ఎలక్ట్రిక్ ఆటో, ప్యాసింజర్ కారు(ఫోర్‌వీల్), గూడ్స్ ట్రక్కు వంటి యూనిట్లను సబ్సిడీపై ప్రభుత్వం అందించనున్నట్టు వివరించారు.ఆసక్తిగలవారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.



దాచేపల్లిలో మాట్లాడుతున్న టీడీపీ నేతలు

అక్రమాలకు కాసు పెట్టింది పేరు

● మహేష్‌రెడ్డిపై టీడీపీ నేతల ఘాటు విమర్శలు

దాచేపల్లి, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి): గత వైసీపీ ప్రభుత్వం మూడువేల ఎకరాలు తప్పుడు రికార్డులతో అన్యాక్రాంతం చేసింది.. వెలకట్టలేని ప్రాణాలను బలిగొంది.. సిమెంట్ ఫ్యాక్టరీల నుంచి వందల కోట్లు కప్పాలు కట్టించుకున్న మీరా.. ఎమ్మెల్యే యరపతినేని గురించి మాట్లాడేది.. అంటూ దాచేపల్లి మండల టీడీపీ నేతలు మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం దాచేపల్లి నగర పంచాయతీ టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో పలువురు నేతలు మాట్లాడారు. మహేష్‌రెడ్డి తమ పత్రికలో తప్పుడు రాతలు రాయిస్తున్నారని ఆరోపించారు. గత ఐదేళ్ల పాలనలో వేల కోట్లు సంపాదించి రూ.వందల కోట్ల విలువైన షాపింగ్‌మాల్స్ నిర్మించిన మీకు యరపతినేని గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. బ్లాస్టింగ్ దాటికి పేదల ఇళ్లు కూలిపోతున్నా, దేవాలయభూములు, పంటకాలువలు ఆక్రమించుకున్న సిమెంట్ ఫ్యాక్టరీల గురించి నోరుమెదపని మీరు వాటి యాజమాన్యాలకు వత్తాసు పలకడంపై ఎవరు కప్పం తీసుకొని మాట్లాడుతున్నారో తెలుస్తుందన్నారు. వైసీపీ పాలనలో ఎన్నో హత్యలు జరిగినా, ఎంతోమంది చిన్నారులు మైనింగ్ క్వారీలో పడి చనిపోయినా, ముస్లిం మైనార్టీలపై దాడులు చేసినా, బడుగు బలహీనవర్గాలపై తప్పుడు కేసులు పెడుతున్నా మాట్లాడని మీరు నేడు సిమెంట్ ఫ్యాక్టరీలను వెనకేసుకు రావటం ఏమిటని? ప్రశ్నించారు. మహేష్‌రెడ్డి దాచేపల్లి మండలంలోనే 3వేల ఎకరాలను కబ్జా చేశారని విమర్శించారు. సమావేశంలో పార్టీ నేతలు తంగెళ్ళ శ్రీనివాసరావు, బెల్లంకొండ బద్రి, నర్ర పుల్లయ్య, అక్కినపల్లి బాలయ్య, చింతపల్లి హసనా మధు, ఆవుల శివకృష్ణ, కంచర్ల రాజు, గోరె రామారావు, వేముల కృష్ణ పాల్గొన్నారు.

జేఎల్ పోస్టులను రద్దు చేయవద్దు

పెదకూరపాడు, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో వ్యాయామ విద్య ఉపాధ్యాయ జేఎల్ పోస్టులను రద్దుచేయవద్దని ఆంధ్రప్రదేశ్ వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తుల కరిముల్లారావు చౌదరి, ప్రధాన కార్యదర్శి ఎం ప్రవీణ్ కిరణ్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. కూటమి ప్రభుత్వం ఈ విషయంపై దృష్టి సారించాలని కోరారు. హైస్కూల్ స్థాయిలో పనిచేస్తున్న ఎంతోమంది స్కూల్ అసిస్టెంట్‌లు ఎంపీడీ అర్హత కలిగివున్నారని, వారిని జూనియర్ కళాశాలల్లోకి ప్రమోట్ చేయాలని కోరారు. ఖాళీగా ఉన్న ఎంపీడీ పోస్టులను భర్తీ చేయాలని వారు కోరారు.

కుడికాలువలో దూకిన వ్యక్తిని కాపాడిన పోలీసులు

మాచర్ల రూరల్: కుడికాల్వలో దూకి ఆత్మహత్యకు యత్నించిన వ్యక్తిని పోలీసులు కాపాడిన సంఘటన మండలంలోని విజయపురిసౌత్‌లో ఆదివారం జరిగింది. విజయపురిసౌత్‌లోని ప్రాజెక్ట్ ఆసుపత్రి సమీపంలో నివాసముంటున్న మునగాల సుబ్బారావు కుటుంబకలహాల నేపథ్యంలో కుడికాల్వలో దూకగా ఎస్ఐ మహ్మద్‌షఫి సిబ్బందితో సుబ్బారావును రక్షించారు.

ముగిసిన టెన్నిస్‌బాల్ క్రికెట్ టోర్నీ

పిడుగురాళ్ల, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి): స్థానిక తిరుమల ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థల క్రీడా ప్రాంగణంలో అండర్-19 రాష్ట్రస్థాయి టెన్నిస్‌బాల్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ఆదివారం ముగిశాయి. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి 260 మంది క్రీడాకారులు హాజరయ్యారు. బాలుర విభాగంలో మొదటి స్థానం ఎన్‌టీఆర్ జిల్లా, ద్వితీయ స్థానం నెల్లూరు జిల్లా, తృతీయ స్థానం పల్నాడు జిల్లా, తిరుపతి జిల్లాలను ఎంపిక చేసినట్లు పల్నాడు జిల్లా టెన్నిస్ బాల్ క్రికెట్ అసోసియేషన్ అబ్జర్వర్ షేక్ రన్ను హుస్సేన్ తెలిపారు. బాలికల విభాగంలో మొదటి స్థానం కడప జిల్లా, రెండవ స్థానం నెల్లూరు, మూడవస్థానం బాపట్ల, తిరుపతి జిల్లాల జట్టులను ఎంపిక చేశారు. బాలుర, బాలికల విభాగంలో ఎంపికైనవారిని రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. క్రీడాకారులు విద్యాసంస్థల అధినేత బొల్లా గిరిబాబు, అసోసియేషన్ జనరల్ సెక్రటరీ పి.కోటేశ్వరరావులు అభినందించారు.



రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపికైనవారిని అభినందిస్తున్న బొల్లా గిరిబాబు, రన్ను హుస్సేన్, కోటేశ్వరరావు తదితరులు

ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

మాచర్లటౌన్, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి): పట్టణంలో ఆదివారం బీజేపీ 45వ ఆవిర్భావ దినోత్సవం ఆ పార్టీ నేతలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పార్కు సెంటర్లో బీజేపీ జెండాను పట్టణ అధ్యక్షుడు ఓర్సు క్రాంతికుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నేతలు బొగ్గవరపు మస్తాన్‌రావు, కూనిశెట్టి వెంకటేశ్వర్లు, పోకూరి కాశీపతి మాట్లాడారు. కార్యక్రమంలో బీజేపీ ఇన్‌చార్జి శెట్టి హనుమతురావు, యేచూరి సురేష్, ఆలేటి సామ్యూల్, మారం వంశీకృష్ణ, లాక పేరయ్య, బొడ్డుపల్లి ఈశ్వరయ్య, గోపవరపు చెన్నకేశవరావు, అన్నవరపు ఏడుకొండలు, శివ, కోటయ్య నాయక్, చల్లా శిరీష, రమణ, మాచర్ల ఇందిరా, ప్రసన్న, భగత్‌సింగ్‌నాయక్, గోపవరపు నీరజ్, తాటిశెట్టి సాంబశివరావు, శ్రీనివాసరాజు, పిట్ల లక్ష్మణ్ పాల్గొన్నారు.

● కారంపూడి, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పట్టణంలోని గాంధీబొమ్మ సెంటర్లో ఆ పార్టీ నేతలు ఘనంగా నిర్వహించారు. బీజేపీ జెండాను రాష్ట్ర కార్యదర్శి శెట్టి హనుమంతురావు, జిల్లా కౌన్సిల్ సభ్యుడు పువ్వాడ శ్రీనివాస్‌లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీజేపీ కోశాధికారి కజ్జం పెద అంజనేయులు, నేతలు పాల్గొన్నారు.

● దుర్గి, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి): దుర్గిలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవం కూటమినేతలు ఘనంగా నిర్వహించారు. స్థానిక గ్రంథాలయం వద్ద బీజేపీ జెండాను సీనియర్ నేత జక్కా సీతారామయ్య ఆవిష్కరించారు. అనంతరం పులిహోర, పానకం పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి భిక్షపతి, బీజేపీ సీనియర్ నేత వెలిదండి శ్రీనివాసరావు, గంజర్ల లక్ష్మి, మండల అధ్యక్షుడు మన్నెం మల్లయ్య, నాగెండ్ల మరియదాసు, తుపాకుల కోటేశ్వరరావు, కప్పెర పెద్దిరాజు, టీడీపీ నేతలు కటకం రామ్మోహనరావు, చిరుమామిళ్ల రామకృష్ణ, శ్రీనివాసరావు, తక్కెళ్లపాటి కోటేశ్వరరావు, కప్పెర ఎల్లయ్య, మల్లె శ్రీను, జనసేన నేతలు రుద్రాల రవి, కటకం భవన్నారాయణ పాల్గొన్నారు.

● రెంటచింతల, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి): రెంటచింతలలోని మెయిన్ సెంటర్‌లో ఆదివారం బీజేపీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తొలుత బీజేపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీనియర్ నేత పోకూరి కాశీపతి, ఇగుటూరి రాజశేఖరరెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు నాగిరెడ్డి, పోలిశెట్టి శ్రీను, పాశం మట్టారెడ్డి, అయోధ్య రాముడు, సురేష్, గోపి, పిచ్చయ్య, విజయసారధి, రాజేశ్వరరావు, చెన్నకేశవులు పాల్గొన్నారు



మాచర్ల: బీజేపీ ఆవిర్భావ దినోత్సవం పాల్గొన్న నాయకులు

ట్రాక్టర్ తిరగబడి డ్రైవర్ మృతి



చంద్రశేఖర్ మృతదేహం

ముప్పాళ్ళ ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి): ట్రాక్టర్ తిరగబడి డ్రైవర్ మృతిచెందిన సంఘటన మండలంలోని కుందురువారిపాలెం పంటపొలాలలో ఆదివారం జరిగింది. పోలీసులు, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం కామినేని చంద్రశేఖర్(35) పొలం పనులతో పాటు ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తుంటాడు. మొక్కజొన్నల లోడు కోసం వెళుతూ బోదెకాల్వ దాటుతుండగా ట్రాక్టర్ చంద్రశేఖర్ మీదగా వెళ్ళి పంటకాలువలో పడింది. దీంతో చంద్రశేఖర్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటనా స్థలాన్ని ఎస్ఐ సోమేశ్వరరావు పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సత్తెనపల్లి ఏరియా వైద్యశాలకు తరలించారు. మృతునికి భార్య వెంకటప్రమీళ, ఇద్దరు కుమారులున్నారు. కుటుంబసభ్యుల ఫిర్యాదుమేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ సోమేశ్వరరావు తెలిపారు.

120 మందికి అన్నదానం

సత్తెనపల్లి, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి): డొక్కా సీతమ్మ అన్నప్రసాద వితరణలో భాగంగా జనసేన నాయకులు అప్పాపురపు నరేంద్ర ఆధ్వర్యంలో ఆదివారం 120మందికి ఏరియా వైద్యశాలలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో డాక్టర్ అహ్మదుల్లా, బత్తుల శ్రీనివాసరావు, పి.రామకోటేశ్వరరావు, జె.రామ్మోహనరావు, డి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

అమరావతి, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి) మండలంలోని తురకపాలెం గ్రామంలో మునగోడు పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఆదివారం మంచినీటి చలివేంద్రాన్ని ప్రారంభించారు. వేసవి ఎండల దృష్ట్యా రైతులు, ప్రయాణికుల కోసం ఈ చలివేంద్రాన్ని ప్రారంభించినట్లు సొసైటీ ప్రతినిధి రాజేశ్వరి తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ మాజీ డైరెక్టర్ వెంకటేశ్వరరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

నేడు 'పేట'లో ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక

● పాల్గొననున్న ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్

చిలకలూరిపేట, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రత్తిపాటి గార్డెన్స్‌లో సోమవారం ఉదయం 10గంటల నుంచి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను నిర్వహించనున్నారు. నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు పాల్గొని నియోజకవర్గంలోని సమస్యలకు సంబంధించి ప్రజల వద్ద నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తారు. ఫిర్యాదుల స్వీకరణకు అన్నివిభాగాలకు చెందిన జిల్లా అధికార యంత్రాంగం, మునిసిపల్ కమిషనర్, మూడు మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ప్రజాప్రతినిధుల సమక్షంలోనే ఫిర్యాదులకు అధికారులు పరిష్కారం చూపుతారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు కోరారు.

నేడు నరసరావుపేట మండల సర్వసభ్య సమావేశం

నరసరావుపేట రూరల్, ఏప్రిల్ 6, (ఆంధ్రజ్యోతి): మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపీపీ మోరబోయిన సుబ్బాయమ్మ అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో క్రిష్ణకుమారి తెలిపారు. నరసరావుపేట మండలంలోని అన్ని గ్రామాల ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు హాజరు కావాలని తెలిపారు. మండలంలోని అన్ని ప్రభుత్వ శాఖల మండలస్థాయి అధికారులు వారి శాఖాపరమైన సంక్షేమ, అభివృద్ధిపై సమగ్ర సమాచారంతో సమావేశానికి హాజరు కావాలని సూచించారు.

అందరికీ సమాన వేతనాలు ఇవ్వాలి

● మునిసిపల్ కార్మికుల డిమాండ్

నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): ఆప్కాస్‌లో ఉన్న కార్మికులకు మిగతా వారితోపాటు సమాన వేతనాలు ఇవ్వాలని మునిసిపల్ కార్మికులు డిమాండ్ చేశారు. ఆదివారం నరసరావుపేట మునిసిపల్ కార్యాలయం వద్ద శ్రీరామనవమి పండగ రోజు మునిసిపల్ కార్మికులు నిరాహార దీక్షచేసి నిరసన తెలియజేశారు. మునిసిపల్ అధికారులు ఇచ్చే వేతనాలతో తమ ఇంటిల్లిపాది పస్తులు ఉండవలసిన పరిస్థితి ఏర్పడిందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. నిరాహార దీక్ష కార్యక్రమంలో జొన్నలగడ్డ వీరమ్మ, సమాధానం, సెల్వి లత, నాగమణి, శ్రీను, చంద్రయ్య, రాజు, ఖాదర్ వలి, వీరయ్య, సాంబయ్య, అబ్రహం, సాల్మన్, దేవా, మునిసిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు సిలార్, మసూద్, జీవరత్నం, వీరకుమార్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వడ్లమూడివారిపాలెం ఆంజనేయ స్వామి తిరునాళ్ల

రొంపిచర్ల, ఏప్రిల్ 6 (ఆంధ్రజోతి): మండలంలోని వడ్లమూడివారిపాలెంలో ఆంజనేయ స్వామి తిరునాళ్ళ ఆదివారం వైభవంగా జరిగింది. మహిళలు పొంగళ్లు నిర్వహించి మొక్కుబడులు తీర్చుకున్నారు. చిన్నారులు మొక్కుబడి ప్రభలను ఆలయం వద్దకు తీసుకు వచ్చారు. ప్రత్యేక అలంకరణలో ఉన్న స్వామివారిని భక్తులు దర్శించుకున్నారు. అదేవిధంగా రొంపిచర్లలోని పడమటిపాలెంలోని ఆంజనేయస్వామి తిరునాళ్ళ ఘనంగా నిర్వహించారు. ఆలయం వద్దకు చిన్నారులు మొక్కుబడి ప్రభలను తీసుకు వచ్చారు. తిరునాళ్ళ సందర్భంగా ఆలయాలకు విద్యుత్ దీపాలంకరణ చేశారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

బీసీ సమరభేరి గోడప్రతుల ఆవిష్కరణ

వినుకొండ టౌన్, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): బీసీలకు 52శాతం రిజర్వేషన్ కల్పించాలని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి నేరెళ్ల రాజు డిమాండ్ చేశారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని బీఎస్పీ కార్యాలయంలో బీఎస్పీ తలపెట్టిన బీసీ సమరభేరి గోడప్రతులను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 11వ తేదీన మహాత్మజ్యోతిరావుఫూలే జయంతిని పురస్కరించుకొని బీసీలకు అన్నిరంగాల్లో సముచిత స్థానం కల్పించాలంటూ బీఎస్పీ ఆధ్వర్యంలో చలో నరసరావుపేట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి బీసీలు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు ఎం.ఏసోబు, ఎం.సురేష్‌బాబు, జి.బాబు, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

చిలకలూరిపేటలో క్రైస్తవుల శాంతి ర్యాలీ

చిలకలూరిపేట, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): పాస్టర్ ప్రవీణ్ పగడాలకు ఘన నివాళి అర్పిస్తూ ఆదివారం చిలకలూరిపేట నియోజకవర్గ క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. స్థానిక నరసరావుపేట సెంటర్ నుంచి ప్రారంభించి పట్టణ ప్రధాన వీధుల గుండా సాగిన ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో క్రైస్తవులు ప్లకార్డులు చేతబూని పాల్గొన్నారు. రైతు బజార్ వద్ద జరిగిన ముగింపు సభలో పాస్టర్ నందమూరి క్రిస్టల్ పాస్టర్ ప్రవీణ్ పగడాలకు నివాళి అర్పించారు.

బనకచర్ల ప్రాజెక్టుకు కవి గుర్రం జాషువా పేరు పెట్టాలి

● ప్రజాసంఘాల నాయకుల డిమాండ్

వినుకొండ, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): బండ్లమోటు వద్ద ఏర్పాటు చేయనున్న బనకచర్ల ప్రాజెక్టుకు జాషువా జలాశయంగా పేరు పెట్టాలంటూ ప్రజాసంఘాల నాయకులు ఆదివారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెల్లటూరు రోడ్డులోని గుమ్మడి వృద్ధాశ్రమంలో వివిధ సంఘాల నేతలు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించరు. కార్యక్రమంలో విశ్రాంతి ఉద్యోగులు ఎం.హెచ్.ప్రసాద్, పల్నాడు జిల్లా సీపీఐ కార్యదర్శి మారుతివరప్రసాద్, కీర్తిపాటి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ షకీలా, కమలారామ్, గుమ్మడి వెంకటేశ్వర్లు, జయబాబు, మల్లికార్జునరావు, అబీబ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

పల్నాడు వార్తలు

◆ నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట

వైభవంగా సీతారాముల కల్యాణం



గోనుగుంట్లవారిపాలెంలో స్వామివారి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు



వినుకొండ రైల్వేస్టేషన్ ఆవరణలో స్వామివారి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న భక్తులు



పట్టాభిరాముని కల్యాణ మహోత్సవాన్ని తిలకిస్తున్న ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ధర్మకర్త నాగసరపు సుబ్బరాయగుప్తా, సయ్యద్ జిలానీ తదితరులు

నరసరావుపేట రూరల్, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామాలలో ప్రత్యేకంగా ఆలయాల వద్ద చలువ పందిళ్లు ఏర్పాటుచేసి సీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగా జరిపించారు. సీతారాముల కల్యాణ మహోత్సవం తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాల వద్దకు చేరుకున్నారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

● నరసరావుపేట టౌన్: నరసరావుపేట పట్టణంలోని పట్టాభిరామస్వామి ఆలయం ప్రాంగణంలోని వెంకటేశ్వర కల్యాణ మండపంలో శ్రీరామనవమి పండుగ పరుస్కరించుకొని పట్టాభిరాముని కల్యాణ మహోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. వంశపారంపర్య ధర్మకర్త మండలి ఛైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్తా ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, జమిందార్ రామకృష్ణ కొండలరావు బహదూర్, గోల్డ్‌మర్చంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కపలవాయి విజయకుమార్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రామచంద్రప్రసాద్, జనసేన రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ జిలానీ, అధికార ప్రతినిధి షేక్ అబ్దుల్ రవూఫ్, జిల్లా ఆర్యవేశ్య సంఘం అధ్యక్షుడు అత్తులూరి సుబ్బారావు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఛైర్మన్ వనమా సాంబశివరావు, నరసరావుపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పి.సత్యనారాయణ తదితరులు హాజరయ్యారు.



గణపవరంలో సీతారాముల కల్యాణం చేస్తున్న పండితులు, పాల్గొన్న దంపతులు

● వినుకొండ: మండలంలోని కోటప్పనగర్, గోనుగుంట్లవారిపాలెంలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కల్యాణ మహోత్సవంలో వినుకొండ మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు దంపతులు పాల్గొన్నారు. అదేవిధంగా రైల్వే విశ్రాంతి ఉద్యోగి భవాని శంకర్ ఆధ్వర్యంలో పట్టణంలో రైల్వేస్టేషన్ ఆవరణలో శ్రీరామనవమి వేడుకలు అంగరంగవైభవంగా నిర్వహించారు. స్వామివారి కల్యాణం అనంతరం భక్తులు తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం సుమారు 2వేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శ్రీరామ నవమి పండుగ సందర్భంగా పట్టణంలోని పలు కూడళ్లల్లో భక్తులు పెద్దసంఖ్యలో చలువ పందిళ్లు వేసి పానకం, వడపప్పు పంపిణీ చేశారు. అదేవిధంగా కొత్తపేటలోని రామాలయం, దక్షిణం బజారులోని బంగారు కొట్లసెంటర్, వేణమ్మ దేవాలయం, ఫ్యాన్సీ సెంటర్, పుట్టాబత్తుని ఆంజనేయ స్వామి దేవాలయాల ఆవరణల్లో శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

● యడ్లపాడు: శ్రీరామ నవమి పర్వదినాన్ని మండల ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. మండలంలోని అన్ని రామాలయాలతోపాటు ఆంజనేయస్వామి దేవాలయాలలో శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. యడ్లపాడు సీతారామచంద్రస్వామి, ప్రపత్తి ఆంజనేయస్వామి ఆలయం, జగ్గాపురంలోని పరివార పట్టాభి సీతారామస్వామి ఆలయం, లింగారావుపాలెం, కారుచోల, గుత్తావారిపాలెం రామాలయాలతోపాటు, తిమ్మాపురం, బోయపాలెంలోని ప్రసన్నాంజనేయస్వామి ఆలయాలలో కల్యాణ వేడుకలను నిర్వహించారు. సాయంత్రం ఉత్సవమూర్తులను మేళతాళాలతో గ్రామోత్సవం నిర్వహించారు.

● రొంపిచర్ల: మండలంలోని గ్రామాల్లో శ్రీరామ నవమి పర్వదినాన్ని ఆదివారం వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పందిళ్ళు వేసి కల్యాణాన్ని నిర్వహించారు. రొంపిచర్ల, కొనకంచివారిపాలెం, కర్లకుంట, వడ్లమూడివారిపాలెం, రెడ్డిపాలెం, సంతగుడిపాడు తదితర గ్రామాల్లో జరిగిన కల్యాణోత్సవాల్లో దంపతులు పాల్గొన్నారు.

● చిలకలూరిపేట: పట్టణంలో శ్రీరామనవమి వేడుకలు ఆదివారం వైభవంగా నిర్వహించారు. మద్దిమల్లయ్య వీధిలోని రామాలయంలో జరిగిన స్వామివారి కల్యాణోత్సవంలో, పండరీపురం 4వ లైన్‌లో పిల్లలమర్రి శ్రీనివాసరావు మిత్రబృందం నిర్వహించిన నవమి వేడుకల్లో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. నరసరావుపేట రోడ్‌లోని షిరిడి సాయిబాబా మందిరములో సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ద్వారకామాయి సద్గురు చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ చల్లా విజయ్ కుమార్ కుటుంబ సభ్యులు పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. బొప్పపాలెంలోని శ్రీసీతారామ సమేత కావమ్మతల్లి మారయ్య స్వామి దేవస్థానంలో జరిగిన సీతారాముల కల్యాణంలో ఆలయ ధర్మకర్త సాప వీర రాఘవులు పాల్గొన్నారు. ప్రత్తిపాటి వెంట కార్యక్రమాలలో బీజేపీ నాయకులు జయరామిరెడ్డి, టీడీపీ నాయకులు పఠాన్ సమద్‌ఖాన్, మద్దిబోయిన శివ, కక్కెర నాగేశ్వరరావు, పి.శివమ్మ, తియ్యగూర యశ్వంత్ రెడ్డి, కనమర్లపూడి రమేష్, లక్ష్మి తిరుమల, కొత్త కోటేశ్వరరావు, మురకొండ మల్లిబాబు, తుబాటి శ్రీహరి పాల్గొన్నారు.

● నాదెండ్ల: మండలంలోని గణపవరం గ్రామంలోని శ్రీ కోదండ రామస్వామి దేవాలయం వద్ద నిర్వహించిన కళ్యాణంలో 54మంది దంపతుల జంటలు పాల్గొన్నారు. బాష్యం విద్యా సంస్థల అధినేత బాష్యం రామకృష్ణ కల్యాణంలో పాల్గొని పూజలు నిర్వహించారు. నాదెండ్ల, తూబాడు, అమీన్‌సాహెబ్‌పాలెం, చందవరం, సాతులూరు, గొరిజవోలు, ఎండుగుంపాలెం తదితర గ్రామాల్లో రాముల వారి కళ్యాణాన్ని నిర్వహించి వడ పప్పు, పానకం పంపిణీ చేశారు.

● బొల్లాపల్లి: మండలంలోని నాయుడుపాలెంలో కోదండ రామస్వామి దేవాలయంలో పువ్వాడ వీరాంజనేయులు ఆధ్వర్యంలో స్వామి కల్యాణం జరిగింది. ఈ సందర్భంగా అన్నదానం నిర్వహించారు.

● శావల్యాపురం: శ్రీరామ నవమి వేడుకలను మండలంలోని కారుమంచి, మతుకుమల్లి, బొందిలిపాలెం, శానంపూడి, శావల్యాపురం, పోట్లూరు, వేల్పూరు తదితర గ్రామాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. శావల్యాపురంలోని కోదండ రామాలయంలో సీతారాముల ఉత్సవ విగ్రహాలను గ్రామపురవీధుల్లో ఊరేగిస్తూ పల్లకిసేవ నిర్వహించారు. సాయంత్రం రామాలయాల్లో భక్తులు భజన కార్యక్రమాలు నిర్వహించారు. నలమాటి వెంకటేష్, వట్టికూటి రాంబాబు, వెంకటరామయ్య, నారాయణరెడ్డి, సత్యరాజు పాల్గొన్నారు.

● ఈపూరు, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఈపూరు, ముప్పాళ్ళ, చిట్టాపురం, వనికుంట, అంగలూరు, కొచ్చెర్ల, అగ్నిగుండాల, కొండ్రముట్ల తదితర గ్రామాలలో రామాలయాల వద్ద నవమి పందిళ్ళు వేసి కల్యాణాన్ని వైభవంగా జరిపించారు.

● నూజెండ్ల: మండల కేంద్రం నూజెండ్ల, ఐనవోలు, వీ అప్పాపురం, మృత్యుంజాపురం, కొత్తజెడ్డవారిపాలెం, ఉప్పలపాడు, ములకలూరు తదితర గ్రామాల్లో ఆదివారం సీతారాముల కల్యాణోత్సవాలు కన్నుల పండువగా నిర్వహించారు. సాయంత్రం ఉత్సవ మూర్తులతో గ్రామోత్సవం నిర్వహించారు.



బోయపాలెంలో సీతారాముల కల్యాణం



శావల్యాపురంలో గ్రామోత్సవాన్ని నిర్వహిస్తున్న భక్తులు



ఐనవోలులో కల్యాణానికి ముస్తాబైన సీతారాములు

ఇక్కడ పండుగ రోజు మినహా అన్ని రోజులూ శ్రీరాముని కల్యాణం

వినుకొండ టౌన్, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): వినుకొండ పట్టణంలోని బోసుబొమ్మ సెంటర్‌లోని పాత శివాలయం ఆవరణలో 11వ శతాబ్దానికి చెందిన చోళ రాజులు నిర్మించిన కోదండ రామస్వామి దేవాలయంలో శ్రీరామనవమి పండుగ సందర్భంగా కల్యాణం జరపకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. వంద సంవత్సరాల క్రితం కల్యాణ మహోత్సవం సందర్భంగా పలు అపచారాలు జరగడంతో నాటి నుంచి నేటివరకు ఈ దేవాలయంలో శ్రీరామనవమి పండుగ రోజు మినహా ప్రతిరోజూ కల్యాణం జరపడం ఆనవాయితీగా ఉంది.



పాతశివాలయం ఆవరణలోని చోళ రాజుల కాలం నాటి కోదండరామస్వామి పురాతన ఆలయం



పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

వైభవంగా సువర్చల ప్రసన్నాంజనేయ స్వామి తిరునాళ్ళ

నాదెండ్ల, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎండుగుంపాలెం సమీపంలో అక్కాయకుంట వద్ద ఉన్న సువర్చల ప్రసన్నాంజనేయస్వామి దేవాలయం తిరునాళ్ళను ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అలంకరణ చేశారు. పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన భక్తులు పూజలుచేసి హారతులు ఇచ్చారు. తరలివచ్చిన భక్తులకు భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నదానం నిర్వహించారు. ఎండుగుంపాలెం, ఇర్లపాడు గ్రామాల వారు విద్యుత్ ప్రభలను ఏర్పాటుచేశారు. కాగా ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు స్వామివారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఏర్పాటుచేసిన విద్యుత్ ప్రభలను సందర్శించి నిర్వాహకులను అభినందించారు. ఆయన వెంట గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కందుల రమణ, గట్టినేని రమేష్, అప్పారావు తదితరులు పాల్గొన్నారు. రాళ్ళబండి ట్రస్ట్ ఫౌండర్ భాస్కర్ రాజు సహకారంతో భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు.

ఉగాది పురస్కారాలు ప్రదానం

వినుకొండ, ఏప్రిల్ 5, (ఆంధ్రజ్యోతి) స్థానిక జాషువా కళా ప్రాంగణంలో రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ వినుకొండ ఆధ్వర్యంలో ఉగాది పురస్కార వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో సేవలు అందించిన తొమ్మిదిమందికి మునిసిపల్ ఛైర్మన్ డాక్టర్ దస్తగిరి చేతులు మీదుగా సన్మానించి అవార్డులు అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంప్రదాయబద్ధంగా ఇలాంటి దినోత్సవాలు జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్, ఎల్ఐసీ డెవలప్‌మెంట్ అధికారి రాయన్, చిలకల జాన్‌సుందర్‌రావు, పల్నాడు జిల్లా క్యాటరింగ్ అసోసియేషన్ కార్యదర్శి మాడిశెట్టి అంకారావు, లెక్చరర్ కరిముల్లా, గుమ్మా అంజిరెడ్డి, గుమ్మడి వెంకటేశ్వరరావు, ముప్పాళ్ళ అశ్వనిలను నిర్వాహకులు ఘనంగా సన్మానించి అభినందించారు.



వైద్యరంగంలో సేవలు అందించిన అశ్వినిని సన్మానిస్తున్న మునిసిపల్ ఛైర్మన్ డాక్టర్ దస్తగిరి

పేద బ్రాహ్మణులకు బియ్యం పంపిణీ



బియ్యం పంపిణీ చేస్తున్న సమితి నాయకులు

వినుకొండ, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): వినుకొండ బ్రాహ్మణ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు జీవీ మాధవరావు ఆధ్వర్యంలో పట్టణంలోని నిరుపేద బ్రాహ్మణ కుటుంబాలకు బియ్యంతో పాటు నూతన వస్త్రాలను ఆదివారం అందజేశారు. దాతల సాయంతో సేవా క్యాక్రమాలను నిర్వహిస్తున్నట్లు మాధవరావు తెలిపారు. కార్యక్రమంలో చింతలచెరువు రఘు, ఉల్లగంటి బాలగురునాథం, నదిగం పవన్‌కుమార్, గాయత్రి, కృష్ణమోహన్, ఎం.వి.శర్మ, సుబ్రహ్మణ్యం, రామ్మూర్తి, వెంకటేశ్వర్లు,శ్రీనివాసాచార్యులు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

దౌర్జన్యంగా ఇల్లు ఖాళీ చేయించారంటూ ఫిర్యాదు

నరసరావుపేట లీగల్, ఏప్రిల్ 6, (ఆంధ్రజ్యోతి): దౌర్జన్యంగా ఇల్లు ఖాళీ చేయించారంటూ పట్టణంలోని గానుగుల బజారుకు చెందిన చెందిన దుర్గకుమారి రెండో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గుర్తు తెలియని పదిమంది వ్యక్తులు ఆదివారం దౌర్జన్యంగా సామాన్లు బయట పడవేసి ఇల్లు ఖాళీ చేయించారని ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



విజేతలకు జ్ఞాపికలను అందచేస్తున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి

విద్యార్థుల ఆసక్తికి అనుగుణంగా తీర్చిదిద్దాలి : ప్రత్తిపాటి

చిలకలూరిపేట, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల అసక్తి, అభిరుచులకు అనుగుణంగా వారిని తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. పట్టణంలోని గోల్కొండ గార్డెన్స్‌లో జరిగిన చైతన్య లిటిల్స్ స్కూల్ 20వ వార్షికోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక పోటీలు తిలకించి విజేతలకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో చైతన్య లిటిల్స్ నిర్వాహకులు ఈదర వీరేష్‌బాబు, ఎంఈవో కె.శ్రీనివాసరావు, వలేటి శ్రీనివాసరావు, ప్రత్యూష సుబ్బారావు, రావిపూడి బ్రహ్మయ్య, ప్రిన్సిపాల్ లక్ష్మి పాల్గొన్నారు.

ఘనంగా బీజేపీ 45వ ఆవిర్భావ దినోత్సవం



బీజేపీ జెండా ఆవిష్కరిస్తున్న ముఖ్యఅతిథి ఏలూరి శశికుమార్, వల్లెపు కృపారావు తదితరులు

నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): నరసరావుపేట పట్టణంలో భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో బీజేపీ జెండా ఆవిష్కరించారు. ముఖ్యఅతిథి ఏలూరి శశికుమార్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీ అన్నారు. భారత దేశాన్ని విశ్వగురువుగా అభివృద్ధిలో అగ్రగామిగా నిలబెట్టే లక్ష్యంతో ప్రధాని నరేంద్రమోడీ నిరంతరం కృషిచేస్తున్నారన్నారు. కార్యక్రమంలో నేషనల్ కౌన్సిల్ సభ్యుడు వల్లెపు కృపారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిపల్లి కృష్ణమోహన్, కామినేని హనుమంతరావు, కేతనబోయిన హనుమంతరావు, జిల్లా సంయోజక్ చిరుమామిళ్ళ ఆదినారాయణరావు, సీనియర్ నాయకుడు మేడికొండ కబ్బిరెడ్డి, అడపా గురునాథరావు తదితరులు పాల్గొన్నారు.

● శానంపూడి (శావల్యాపురం): బీజేపీ 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండలంలోని శానంపూడిలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా బీజేపీ మండలాధ్యక్షుడు గట్టుపల్లి శ్రీనివాసరావు, పోగ్రాం ఇన్‌చార్జి ఎంవీ అప్పారావు, పార్టీ సీనియర్ నేత పత్తిపాటి మణికంఠనాయుడు, గుంజా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని బీజేపీ నూతన జెండాను ఆవిష్కరించారు. బీజేపీ మండలాధ్యక్షుడు శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశాభివృద్ధి, పేదల సంక్షేమమే లక్ష్యంగా బీజేపీ ప్రభుత్వం పాటుపడుతుందని అన్నారు. అనంతరం కార్యకర్తలకు, చిన్నారులకు మిఠాయిలు, పండ్లు పంపిణీ చేశారు.

● వినుకొండ టౌన్: భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వినుకొండ పట్టణ శాఖ ఆధ్వర్యంలో వినుకొండ ప్రధాన బజార్‌లోని ఫ్యాన్సీ సెంటర్‌లో ఆదివారం పట్టణ పార్టీ అధ్యక్షుడు కోట వెంకటసుధాకర్ పార్టీ జెండాను ఎగరవేసి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. అనంతరం పార్టీ నాయకులు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సుధా గణేష్, పి.రాజు, వై.లెనిన్, జి.సుజాత, పి.రాఘవులు, ఎ.మూర్తయ్య, బండి వెంకటేశ్వర్లు, అయోధ్య, బాబ్జి, ఎన్.శ్రీనివాసరావు, రాజా, జి.అనిల్, నరసింహారావు, డి.లక్ష్మీనారాయణ, రాయచంద్రరావు, మహేష్, వెంకటరెడ్డి, నరేంద్ర, ఆర్.నరసింహరావు, కె.సుబ్బారావు, కాశి, ప్రకాష్, కోటేశ్వరరావు, నరేష్, సునీల్, గురవయ్య, తదితరులు పాల్గొన్నారు.